




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 12 సంచిక : 213 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | బుధవారం 8 ఏప్రిల్ 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :213 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | WED 8 APRIL 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## కేరళలో ముగిసిన ప్రచార హోరు...
# రేపు పోలింగ్

- కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి మంగళవారం సాయంత్రం 6 గంటలకు తెర
- వరుసగా మూడోసారి అధికారం కోసం పినరయి విజయన్, గెలుపుపై ధీమాతో యూడీఎఫ్
- ఈసారి కచ్చితంగా ఖాతా తెరుస్తామంటున్న బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ
- ఏప్రిల్ 9న 2.71 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్న వైనం
- ప్రచార చివరి రోజున మూడు కూటముల భారీ రోడ్ షోలతో హోరెత్తిన కేరళ

- మిగతా2లో



## ఏబీఎన్ ఆఫీస్ వద్ద వైసీపీ
# శ్రేణుల ఆందోళన..

- ఆర్కే వీకెండ్ కామెంట్ కథనంపై వైసీపీ శ్రేణుల నిరసన
- ఏబీఎన్-ఆంధ్రజ్యోతి కార్యాలయం ముట్టడికి యత్నం
- మావిగన్ వివాదాన్ని పక్కదోవ పట్టించేందుకేనని విమర్శలు
- అపోలో ఆసుపత్రి రోగులకు తీవ్ర అసౌకర్యం

**పెన్ పవర్ డెస్క్:**ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో ప్రసారమైన 'వీకెండ్ కామెంట్ బై ఆర్కే' కథనంపై వైసీపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మంగళవారం వైసీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హైదరాబాదులోని ఏబీఎన్-ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. కార్యాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించిన నిరసనకారులను పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. వైసీపీ అధినేత, ఏపీ

- మిగతా2లో



## ఏపీ అగ్నిమాపక శాఖకు
# కొత్త రూపు...

### ఆధునిక వాహనాలు, పరికరాలు ప్రారంభించిన సీఎం చంద్రబాబు

- అగ్నిమాపక శాఖ ఆధునీకీకరణకు ప్రభుత్వం శ్రీకారం
- రూ.33.25 కోట్ల విలువైన వాహనాలు, పరికరాలను ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలో పెరుగుతున్న హై-రైజ్ భవనాలకు అనుగుణంగా ఆధునికీకరణ జరగాలన్న సీఎం
- ప్రజల ప్రాణాలను కాపాడటమే తొలి ప్రాధాన్యమని అధికారులకు స్పష్టం
- మొత్తం రూ.252.93 కోట్లతో శాఖను బలోపేతం చేసేందుకు ప్రణాళిక

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక, విపత్తు నిర్వహణ శాఖ బలోపేతం దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. శాఖ ఆధునికీకరణలో భా గంగా మొత్తం రూ. 252.93 కోట్లతో చేప ట్టిన ప్రణాళికలో తొలి దశగా, రూ. 33.25 కోట్ల విలువైన నూతన వాహనాలు, అత్యా ధునిక పరికరాలను ముఖ్యమంత్రి చంద్రబా బు మంగళవారం ప్రారంభించారు. అమరావతిలోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన జెండా ఊపి కొత్త వాహనాలను సేవలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా అధికా రులు కొనుగోలు చేసిన పరికరాలు, వాహ నాల పనితీరును ముఖ్య మంత్రికి వివరిం చారు. తొలి విడతలో భాగంగా రూ. 18 కోట్ల వ్యయంతో 25 అధునాతన అగ్నిమాపక శకటాలు, రూ. 10 కోట్లతో హై ప్రెషర్ పంపులు కలిగిన 40 క్విక్ రెస్పాన్స్ వాహనాలు, రూ. 2.49 కోట్లతో 50 అత్యవసర రబ్బర్ బోట్లు, రూ. 2.08 కోట్లతో 30 బీఏ సెట్ కంప్రెస ర్లను ప్రభుత్వం సమకూర్చింది. కేంద్ర ప్రభుత్వ నిధులను సమర్థంగా వినియోగిం చుకుని ఈ పరికరాలను అందుబాటులోకి తెచ్చిన అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. ఈ కార్యక్రమం లో సీఎం మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలను కాపాడటానికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. రాజధానితో పాటు రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో ఎత్తైన భవనాల (హై-రైజ్ బిల్డింగ్‌లు) నిర్మాణం పెరుగుతున్నందున, వాటికి అనుగుణంగా అగ్నిమాపక శాఖ ఆధునిక పరికరాలను సమకూర్చుకోవాలని సూచించారు. గతంలో అగ్నిమాపక విభాగంలో ఏపీ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేదని, మళ్లీ అదే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విపత్తుల సమయంలో పొరుగు రాష్ట్రాలకు సైతం సహాయం చేసిన ఘనమైన చరిత్ర మనకు ఉందని గుర్తుచేశారు. అన్ని సవాళ్లను అధిగమించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులను సమర్థంగా

- మిగతా2లో

## రాష్ట్రంలో ప్రతి ఉద్యోగాన్ని
# పక్కాగా ట్రాక్ చేయాలి

- రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యమన్న మంత్రి లోకేశ్
- ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ప్రతి ఉద్యోగాన్ని ట్రాక్ చేయాలని ఆదేశం
- ఒప్పందాలు చేసుకున్న 787 కంపెనీల పెట్టుబడుల గ్రౌండింగ్‌పై దృష్టి
- చిన్న, పెద్ద పరిశ్రమలు రెండూ సమానమేనని స్పష్టం చేసిన ప్రభుత్వం
- ఇప్పటివరకు 6.25 లక్షల ఉద్యోగాలు కల్పించినట్లు వెల్లడించిన అధికారులు



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కలిపి 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని, అందుకోసం ఇప్పటివరకు ఇచ్చిన ప్రతి ఉద్యోగాన్ని పక్కాగా ట్రాక్ చేయాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో మంగళవారం 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ఏర్పాటు చేసిన మంత్రుల ఉపసంఘం సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.

రాష్ట్రానికి ఇప్పటివరకు వచ్చిన పరిశ్రమలు, వాటి ద్వారా కల్పించిన ఉద్యోగాలు, ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్న ప్రాజెక్టుల గ్రౌండింగ్ పురోగతిపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఇప్పటివరకు రాష్ట్ర యువతకు వివిధ రంగాల్లో 6.25 లక్షల ఉద్యోగాలు కల్పించినట్లు అధికారులు తెలిపారు. 20 లక్షల ఉద్యోగాల లక్ష్యాన్ని చేరుకోవడానికి అనుసరిస్తున్న వ్యూహాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని మేము వాగ్దానం చేశాం. ఆ లక్ష్య సాధనకు ప్రతిఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలి. నైపుణ్యం పోర్టల్

- మిగతా2లో

## గతంలో చేసిన తప్పే
# చంద్రబాబు మళ్లీ చేస్తున్నారు

- కూటమి ప్రభుత్వం ఒకే ప్రాంతానికి ప్రాధాన్యతను ఇస్తోందన్న ధర్మాన
- ఉత్తరాంధ్ర, రాయలసీమకు అన్యాయం జరుగుతోందని విమర్శ
- రాజ్యాంగ విరుద్ధంగా అమరావతిని శాశ్వత రాజధాని చేశారని మండిపాటు



**పెన్ పవర్ డెస్క్:**అభివృద్ధి వికేంద్రీకరణే అసలైన ప్రజాస్వామ్యమని, కూటమి ప్రభుత్వం కేవలం ఒకే ప్రాంతానికి ప్రాధాన్యతనిస్తూ ఉత్తరాంధ్ర, రాయలసీమలకు అన్యాయం చేస్తోందని మాజీ మంత్రి, వైసీపీ నేత ధర్మాన ప్రసాదరావు మండిపడ్డారు. శ్రీకాకుళంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ...

- మిగతా2లో



## ఈ రాత్రికి ఓ జాతి మొత్తం
# అంతమైపోతుంది...

### ఇరాన్ ప్రజలను దేవుడే కాపాడాలి: ట్రంప్

- ఇరాన్‌ను ఉద్దేశించి ట్రంప్ సంచలన వ్యాఖ్యలు
- ఒప్పందం కుదరకపోతే నాగరికత అంతమవుతుందని హెచ్చరిక
- ట్రూత్ సోషల్‌లో తీవ్రమైన పోస్ట్ చేసిన అమెరికా అధ్యక్షుడు
- పాలన మార్పుతో అద్భుతాలు జరగవచ్చని వ్యాఖ్య
- 47 ఏళ్ల దోపిడీ, అవినీతికి ఈ రాత్రితో ముగింపు అని పేర్కొన్న ట్రంప్

**పెన్ పవర్ డెస్క్:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికాతో ఒప్పందానికి ఇరాన్ అంగీకరించని పక్షంలో తీవ్ర

- మిగతా2లో

## ఆదాయానికి మించిన ఆస్తులు...

### దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి అరెస్ట్



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కాళింగిరి శాంతిని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు అరెస్ట్ చేశారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఫిర్యాదుల నేపథ్యంలో మంగళవారం ఆమె నివాసంతో పాటు పలు ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు ఏకకాలంలో సోదాలు నిర్వహించాయి. ఈ తనిఖీల్లో భారీగా అక్రమాస్తులు బయటపడటంతో

- మిగతా2లో

## కాలేజీ విద్యలో మార్పులు,
# వేగంగా ఇళ్ల నిర్మాణం...

### అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

- ప్రభుత్వ పథకాల అమలుపై ఆర్టీజీఎస్ నుంచి సీఎం సమీక్ష
- 5 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- కాలేజీ విద్యలో ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా మార్పులు
- ప్రమాదాల నివారణ, ప్రజా భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచన
- అవేర్ 2.0 మొబైల్ యాప్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి

- మిగతా2లో



# మా రెడ్ లైన్స్ దాటొద్దు...

### ట్రంప్ హెచ్చరికలకు ఘాటుగా బదులిచ్చిన ఇరాన్

- వెనక్కి తగ్గేది లేదంటూ ఇరాన్ తీవ్ర హెచ్చరిక
- ట్రంప్ విధించిన గడువు సమీపిస్తున్న వేళ పెరిగిన ఉద్రిక్తతలు
- ఇప్పటికే అమెరికా, ఇజ్రాయెల్ లక్ష్యాలపై దాడులు చేశామని ప్రకటన
- ప్రాంతీయ ఆయిల్, గ్యాస్ కేంద్రాలను ధ్వంసం చేస్తామని బెదిరింపు



**పెన్ పవర్ డెస్క్:** మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. అమెరికా విధించిన గడువు సమీపిస్తున్న వేళ, ఇరాన్ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. తమ 'రెడ్ లైన్స్' (హద్దులు) దాటితే తీవ్ర పరిణామాలు తప్పవని, తమ స్పందన మధ్యప్రాచ్యం దాటి విస్తరిస్తుందని ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ స్పష్టం చేసింది. ఇప్పటికే అమెరికా, ఇజ్రాయెల్ సైనిక స్థావరాలపై బాలిస్టిక్, క్రూజ్ క్షిపణులతో పాటు డ్రోన్లతో దాడులు చేసినట్లు

### 'మావిగన్' నుంచి డైవర్షన్ కోసమే ఏబీఎన్ రాధాకృష్ణ ఈ వ్యాఖ్యలు చేశారు



- మహిళలను కించపరిచేలా దిగజారుడు వ్యాఖ్యలు చేశారని ఫైర్
- 'మావిగన్' చర్చను పక్కదారి పట్టించేందుకే ఈ దాడి అని ఆరోపణ
- రాధాకృష్ణపై చర్యలు తీసుకోవాలని, క్షమాపణ చెప్పాలని డిమాండ్
- చంద్రబాబు, పవన్ మౌనాన్ని తప్పుబట్టిన వైఎస్ జగన్

- మిగతా2లో

## రాబోయే 48 గంటలు ఇళ్ల నుంచి
# అడుగు బయటపెట్టొద్దు..

### ఇరాన్‌లోని భారత పౌరులకు కేంద్ర ప్రభుత్వం కీలక సూచన

- ఈ రాత్రి ప్రపంచచరిత్రలో కీలక ఘట్టంలా నిలిచిపోతుందన్న ట్రంప్
- ఓ నాగరికత ముగిసిపోతుందని ఇరాన్ కు తీవ్ర హెచ్చరిక
- ఇరాన్ లోని భారత పౌరుల పరిస్థితి పట్ల అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం
- తదుపరి 48 గంటల పాటు ఇళ్లకే పరిమితం కావాలని సూచన
- సైనిక స్థావరాలు, విద్యుత్ కేంద్రాలకు దూరంగా ఉండాలని స్పష్టం



# ఎడిటర్ వ్యూ

## ఆదాయానికి మించిన ఆస్తులు... దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి అరెస్ట్

- మొదటి పేజి తరువాయి

ఆమెను అదుపులోకి తీసుకున్నారు. శాంతిని విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి ఏప్రిల్ 21 వరకు రిమాండ్ విధించారు. దాంతో ఆమెను విజయవాడ జిల్లా జైలుకు తరలించారు.మంగళవారం ఉదయం తాడేపల్లి, ఉండవల్లితో పాటు మొత్తం నాలుగు ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు చేపట్టారు. సుమారు ఆరు గంటల పాటు సాగిన ఈ సోదాల్లో విశాఖపట్నం ఎండాడలో ఒక విలాసవంతమైన ఫ్లాట్, తాడేపల్లి సమీపంలోని కుంచనపల్లిలో జీ౦2 భవనాన్ని గుర్తించారు. వీటితో పాటు 770 గ్రాముల బంగారు ఆభరణాలు, 3 కిలోల వెండి వస్తువులు, రూ.1.15 లక్షల నగదు, బ్యాంకు ఖాతాల్లో మరో రూ.3 లక్షలు, ఒక కారు, ఒక ద్విచక్ర వాహనం ఉన్నట్లు ఏసీబీ వర్గాలు వెల్లడించాయి.కాళింగిరి శాంతి గతంలోనూ పలు వివాదాలతో వార్తల్లో నిలిచారు. అక్రమాల ఆరోపణల కారణంగా గత ఏడాది జులై నుంచి ఈ ఏడాది మార్చి వరకు ఆమె సస్పెన్షన్‌లో ఉన్నారు. హైకోర్టు ఆదేశాలతో ఇటీవలే ఆమెను విధుల్లోకి తీసుకున్నారు. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి పేరుతో ముడిపడి పలు ఆరోపణలు రాగా, వాటిని ఆమెతో పాటు విజయసాయిరెడ్డి కూడా ఖండించడం తెలిసిందే.

## ఏబీఎన్ ఆఫీస్ వద్ద వైసీపీ శ్రేణుల ఆందోళన..

- మొదటి పేజి తరువాయి

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ 'మావిగన్' వ్యాఖ్యలపై ఏబీఎన్ ఆంధ్రజ్యోతి యజమాని, ప్రముఖ పాత్రికేయుడు రాధాకృష్ణ తన వీకెండ్ కామెంట్ లో విశ్లేషణ చేశారు. ఈ కథనం అటు ఏబీఎన్ ఛానల్ లో, ఇటు ఆంధ్రజ్యోతి దినపత్రికలో కొత్త పలుకు కాలమ్ లో ప్రచురితమైంది. ఇందులో రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యలపై వైసీపీ క్యాడర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.ఏపీ మహిళలను అవమానించారంటూ రాధాకృష్ణపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదే అంశంపై మంగళవారం ఉదయం హైదరాబాద్ లోని ఫిల్మ్ నగర్ లో ఉన్న ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఛానల్ ఆఫీసును ముట్టడించేందుకు పెద్ద సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు తరలివచ్చారు. పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా బారికేడ్లు ఏర్పాటు చేసి వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఏబీఎన్ ఆఫీసు వద్ద ట్రాఫిక్ జామ్ అయింది. వైసీపీ నాయకులు, కార్యకర్తలు తమ వాహనాలను రోడ్డుపైనే పార్క్ చేయడంతో ఆ మార్గంలో వెళ్లే వాహనాలకు ఇబ్బందులు తప్పలేదు. సమీపంలోనే అపోలో ఆసుపత్రి ఉండడంతో చికిత్స కోసం వచ్చిన రోగులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. పోలీసులు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నా వైసీపీ శ్రేణులు వినిపించుకోలేదు. నిరసనకారులు వైసీపీ నేత అంబటి రాంబాబు నేతృత్వంలో ఏపీ నుంచి హైదరాబాద్ కు వచ్చినట్లు తెలుస్తోంది.

## 'మావిగన్' నుంచి డైవర్షన్ కోసమే ఏబీఎన్ రాధాకృష్ణ ఈ వ్యాఖ్యలు చేశారు

ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీ నాయకుల భార్యలను ఉద్దేశించి రాధాకృష్ణ అత్యంత అసహ్యకరమైన, దిగజారిన భాషను ఉపయోగించారని, ఇది మహిళలను ఉద్దేశపూర్వకంగా అవమానించడమేనని జగన్ తీవ్రంగా ఖండించారు. ఈ వ్యాఖ్యలు కేవలం విమర్శ కాదని, మహిళల ఆత్మగౌరవంపై చేసిన దాడిగా భావించాలని ఆయన అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ ప్రకటన చేశారు.

**జగన్ ట్వీట్ ఇదే...!**

"రేపు వైయస్ జగన్ మోహన్ రెడ్డి మీ భార్యలను మీ భార్యలు కాదని చెబితే, మీరు దాన్ని నమ్మి, మీ సొంత భార్యలను అక్కచెల్లెళ్లుగా భావించి మరీ పెళ్లి సంబంధాలు చూసే స్థాయికి దిగజారిపోతారు. అంతగా వెన్నెముకలేని నాయకులు వైసీపీలో ఉన్నారు!" అంటూ వేమూరి రాధాకృష్ణ ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఛానల్ లో వ్యాఖ్యానించారు. మహిళలను ఉద్దేశించి ఇలాంటి అసహ్యకరమైన, దిగజారిన భాషను ఉపయోగించడం, వారిని రాజకీయ చర్చల్లోకి లాగడం విమర్శ కానే కాదు. ఆ వ్యాఖ్యలు మహిళలను అవమాన పరచడమే కాకుండా, వారిని కించపరిచేలా చేసిన దాడిగానే భావించాలి. ఎలాంటి వివక్ష పూరిత జర్నలిజం చేస్తున్నారన్నదానిపై ఈ వ్యాఖ్యలు తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇవి మహిళలను అవమానించడానికే కాదు, ప్రజల్లో 'మావిగన్ ప్రతిపాదనపై జరుగుతున్న చర్చను దారి మళ్లించడానికి ఉద్దేశపూర్వకంగా చేసిన ప్రయత్నం.

'మావిగన్ ప్రతిపాదనను రాజకీయంగా ఎదుర్కోలేక, చంద్రబాబు, ఆయనకు అనుకూలంగా ఉన్న మీడియా ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తోంది. దీంట్లో భాగంగా తప్పుడు ప్రచారాలు చేయడమే కాకుండా దూషణలకు కూడా దిగారు. మేము శాంతియుతంగా నిరసనలు చేపట్టి, రాధాకృష్ణపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాం. ఇంత తీవ్రమైన వ్యాఖ్యలు చేసినప్పటికీ, మా నాయకులు, కార్యకర్తలు ఎక్కడా హింసకు పాల్పడకుండా, శాంతియుతంగా, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ అత్యంత సంయమనంతో వ్యవహరించారు. ఈ జుగుప్సాకర వ్యాఖ్యలను ఖండించకుండా, చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ ఈ వ్యాఖ్యలకు మద్దతు ఇవ్వడం, మహిళల పట్ల వారికి ఉన్న అవమానకర ధోరణిని, ద్వేషభావాన్ని చూపిస్తోంది. రాధాకృష్ణపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. బాధ్యతారహిత, విషపూరిత వ్యాఖ్యలను సమర్థించిన నాయకుల వైఖరిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం" అంటూ జగన్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు.

# కాలేజీ విద్యలో మార్పులు, వేగంగా ఇళ్ల నిర్మాణం...

ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా భావిస్తున్న పథకాలు, కార్యక్రమాలను పక్కా ప్రణాళికతో, వేగంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో చేరుకోవడంలో ఎలాంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరి, వారిలో సంతృప్తి కలిగించేలా సేవలు అందించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. మంగళవారం అమరావతిలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి ఆయన వివిధ శాఖల పనితీరుపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు.

**ఇళ్ల నిర్మాణం, ఇసుక సరఫరాపై కీలక ఆదేశాలు**

ఈ ఏడాది మరోసారి సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఆ దిశగా గృహ నిర్మాణ శాఖ వేగంగా పనిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. టిడ్కో ఇళ్లు కాకుండానే మరో 5 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలన్నారు. ఇళ్ల నిర్మాణంతో పాటు, ఇంటి స్థలాల పంపిణీ ప్రక్రియను కూడా వెంటనే ప్రారంభించాలని సూచించారు. సర్వే ప్రకారం సుమారు 2 లక్షల మంది ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని, వారికి వీలైనంత త్వరగా స్థలాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఇక, వర్షాకాలంలో ఇసుక సరఫరాలో ఇబ్బందులు రాకుండా ఇప్పటి నుంచే నిల్వలు పెంచుకోవాలని చెప్పారు. ప్రజలకు ఉచితంగా ఇసుక అందిస్తున్నందున, రవాణా పేరుతో రీచ్‌ల వద్ద, స్టాక్ యార్డుల వద్ద అదనపు ఛార్జీలు వసూలు చేయకుండా కఠిన నిఘా ఏర్పాటు చేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

**కాలేజీ విద్యలో సమూల మార్పులు**

రాష్ట్రంలో కాలేజీ విద్యను ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా పటిష్ఠం చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. కాలేజీ విద్యలో రీ-ఓరియెంటేషన్ తీసుకురావాల్సిన అవసరం ఉందని, దీనిపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. యూనివర్సిటీలతో నిరంతరం అనుసంధానమవుతూ, సాంప్రదాయ కోర్సులతో పాటు పరిశ్రమల అవసరాలకు తగిన డిమాండ్ ఉన్న కొత్త కోర్సులను ప్రవేశపెట్టేలా కరిక్యులమ్‌ను రీ-స్ట్రక్చర్ చేయాలన్నారు. విశ్వవిద్యాలయాల ర్యాంకింగులు మరింత మెరుగుపడాలని, విశాఖలోని ఆంధ్రా యూనివర్సిటీతో పాటు ఇతర యూనివర్సిటీలు కూడా ఈ దిశగా కృషి చేయాలని సూచించారు. ఉన్నత విద్యామండలి (హయ్యర్ ఎడ్యుకేషనల్ కౌన్సిల్) మరింత చురుగ్గా వ్యవహరించాలని చెప్పారు.

**ప్రజా భద్రతకు పెద్దపీట.. ప్రమాదాల నివారణపై దృష్టి**

మధ్యాహ్న భోజన పథకం అమలులో ఎలాంటి ఫిర్యాదులకు తావుండకూడదని సీఎం స్పష్టం చేశారు. క్రీడల ప్రోత్సాహానికి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) తన కార్యకలాపాలను పెంచాలని, 5కే రన్ వంటి కార్యక్రమాలతో యువతలో ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని అన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ట్రిపుల్ రైడింగ్ వల్ల ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలను కఠినంగా అమలు చేయడానికి ముందు, హెల్మెట్ వాడకం ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. విద్యుత్, కేబుల్ తీగలు వేలాడటం వల్ల జరుగుతున్న అగ్ని ప్రమాదాలను నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని గట్టిగా హెచ్చరించారు.

**పిడుగుపాటు హెచ్చరికలు... అవేర్ 2.0 యాప్ ఆవిష్కరణ**

పిడుగుపాటు వల్ల ప్రజల ప్రాణాలు కోల్పోకూడదనే ఉద్దేశంతో ముందస్తు హెచ్చరికలు పంపుతున్నా, మరణాలు సంభవించడంపై సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. టెక్నాలజీని వినియోగించడంతో పాటు, క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. ఫలానా టవర్ లొకేషన్ పరిధిలో పిడుగులు పడే ప్రమాదం ఉందని నెట్‌వర్క్ ద్వారా ప్రజలకు తెలియజేసే వ్యవస్థను పరిశీలించాలని ఆదేశించారు. సమీక్ష అనంతరం ఆర్టీజీఎస్ రూపొందించిన 'అవేర్ 2.0' మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రతి ఉద్యోగాన్ని పక్కాగా ట్రాక్ చేయాలి

- మొదటి పేజి తరువాయి

తరహాలోనే, ఆధార్ లేదా కేవైసీ అనుసంధానంతో ప్రతి ఉద్యోగాన్ని ట్రాక్ చేసేందుకు ఒక బలమైన వ్యవస్థను రూపొందించాలి" అని స్పష్టం చేశారు. ప్రభుత్వ దృష్టిలో చిన్న పరిశ్రమలు, పెద్ద పెట్టుబడులు రెండూ సమానమేనని, ఉద్యోగాల కల్పనే తమకు అత్యంత ముఖ్యమని ఆయన తేల్చిచెప్పారు. పెట్టుబడుల గ్రౌండింగ్‌పై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని, క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. దీనిపై ప్రతివారం సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు.పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతుల ప్రక్రియను సింగపూర్, దుబాయ్ కంటే సులభతరం చేయాలని మంత్రి లోకేశ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. "పరిశ్రమలకు అవసరమైన అన్ని శాఖల అనుమతులు, నిరభ్యంతర పత్రాలను (ఎన్వోసీ) మ్యాపింగ్ చేసి, వాటి పురోగతిని పర్యవేక్షించేందుకు ఒక ట్రాకింగ్ వ్యవస్థను అభివృద్ధి చేయాలి. ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్న 787 కంపెనీలను నిరంతరం ట్రాక్ చేస్తూ, అవి కార్యరూపం దాల్చేలా చూడాలి" అని ఆదేశించారు.

ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఈడీబీ)ను మరింత బలోపేతం చేయాలని, ప్రతి శాఖ ఈడీబీ ట్రాకర్‌ను పర్యవేక్షించేందుకు ఒక సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్‌ను నియమించాలని సూచించారు. ఎంఎస్ఎంఈ పార్కులు, టెక్స్‌టైల్ ఇండస్ట్రీకి పవర్ బ్యాంకింగ్ వంటి అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు.ఈ ఉన్నతస్థాయి సమావేశంలో మంత్రులు టీజీ భరత్, కొల్లు రవీంద్ర, పి. నారాయణ, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేశ్, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్, పరిశ్రమలు, ఐటీ, నైపుణ్యాభివృద్ధి తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏపీ అగ్నిమాపక శాఖకు కొత్త రూపు...

- మొదటి పేజి తరువాయి

సద్వినియోగం చేసుకుని అగ్నిమాపక శాఖను మరింత బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి అనిత, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, అగ్నిమాపక శాఖ డీజీ పీవీ రమణ, హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గతంలో చేసిన తప్పే చంద్రబాబు మళ్లీ చేస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

ఆయన ప్రభుత్వ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. గతంలో హైదరాబాద్‌పైనే నిధులు కుమ్మరించడం వల్ల ఏపీకి నష్టం జరిగిందని, ఇప్పుడు అమరావతి విషయంలో చంద్రబాబు మళ్లీ అదే తప్పు చేస్తున్నారని హెచ్చరించారు. శ్రీకృష్ణ కమిటీ సూచనలను పెడచెవిన పెట్టడం సరికాదన్నారు. నిపుణుల కమిటీ నివేదికలను కాదని, రాజ్యాంగ విరుద్ధంగా అమరావతిని శాశ్వత రాజధానిగా మార్చారని ఆరోపించారు. దీని కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి చట్ట సవరణ చేయించారని పేర్కొన్నారు. 80 ఏళ్ల వయసులో కూడా ఉత్తరాంధ్ర ప్రజలు వలస వెళుతున్నారని ధర్మాన ఆవేదన వ్యక్తం చేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించడం లేదని ప్రభుత్వంపై మండిపడ్డారు. రూ. 3.30 లక్షల కోట్ల బడ్జెట్‌లో శ్రీకాకుళం ప్రాజెక్టులకు రూ. 1,000 కోట్లు కూడా ఇవ్వరా? అని ప్రశ్నించారు.అమరావతి మౌలిక వసతులకే రూ. 2 లక్షల కోట్లు కావాలని, అది పూర్తి కావడానికి 50 ఏళ్లు పడుతుందని స్వయంగా సీఎం చెబుతున్నారని విమర్శించారు. అన్ని ప్రాంతాలను సమానంగా చూడాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉందని అన్నారు.

## కేరళలో ముగిసిన ప్రచార హోరు... రేపు పోలింగ్

కేరళ అసెంబ్లీ ఎన్నికల హోరాహోరీ ప్రచారానికి మంగళవారం సాయంత్రం 6 గంటలతో తెరపడింది. మూడు వారాలకు పైగా సాగిన ఈ ఉత్కంఠభరిత రాజకీయ యజ్ఞం ముగియడంతో రాష్ట్రమంతా ఇప్పుడు ఏప్రిల్ 9న జరిగే పోలింగ్ కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. ప్రచార పర్వం ముగియడంతో ఇక బుధవారం రాష్ట్రవ్యాప్తంగా మైకులు మూగబోనున్నాయి.

ప్రచారానికి చివరి రోజైన మంగళవారం కేరళ వీధులు పండుగ వాతావరణాన్ని తలపించాయి. అధికార ఎల్డీఎఫ్, ప్రతిపక్ష యూడీఎఫ్, ఎన్డీఏ కూటములకు చెందిన అభ్యర్థులు, కార్యకర్తలు భారీ రోడ్ షోలు, డప్పు చప్పుళ్లు, రంగురంగుల ఊరేగింపులతో హోరెత్తించారు. తమ అభ్యర్థే గెలవబోతున్నారన్న ధీమాతో ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు కనిపించడం ఈ చివరి ఘట్టం ప్రత్యేకత. ఇది కేరళ రాజకీయ సంస్కృతికే ప్రత్యేకం అనదగ్గ రీతిలో, ఒక భారీ శక్తి ప్రదర్శనగా నిలిచింది. చట్టప్రకారం నాయకులందరూ తమ తమ నియోజకవర్గాలకు తిరిగి వెళ్లి, పోలింగ్‌కు ముందు చివరి వ్యూహాలపై దృష్టి సారిస్తారు. ఆ తర్వాత గురువారం (ఏప్రిల్ 9) అసలైన సమరానికి తెరలేస్తుంది. రాష్ట్రంలోని 2.71 కోట్ల మంది ఓటర్లు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం) బటన్ నొక్కి, తమ తీర్పును వెలువరించనున్నారు.ఈ ఎన్నికల బరిలో ముఖ్యమంత్రి పినరయి విజయన్ చారిత్రక విజయంపై కన్నేశారు. వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చి కేరళ రాజకీయాల్లో అపూర్వమైన రికార్డు సృష్టించాలని ఆయన భావిస్తున్నారు. అభివృద్ధి, కొనసాగింపు నినాదాలతో ఎల్డీఎఫ్ ప్రజల ముందుకు వెళ్లింది. అయితే, కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి మాత్రం గెలుపు తమదేనని ధీమా వ్యక్తం చేస్తోంది. వయనాడ్‌లో ప్రచారం చేసిన ప్రియాంక గాంధీ, ప్రభుత్వ వ్యతిరేకత తమకు కలిసొస్తుందని, సునాయాసంగా గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

మరోవైపు, బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ఈసారి కేరళలో తమ ఉనికిని బలంగా చాటాలని చూస్తోంది. 2021లో ఒక్క సీటు కూడా గెలవని ఆ పార్టీ, ఈసారి కచ్చితంగా ఖాతా తెరవడమే కాకుండా, పలు స్థానాలు గెలిచి రాష్ట్ర రాజకీయాల్లో నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుతామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రచారంలో భాగంగా రేవంత్ రెడ్డి, పినరయి విజయన్ వంటి నేతల మధ్య జరిగిన వాడీవేడీ మాటల యుద్ధం కూడా రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించింది.

# మా రెడ్ లైన్స్ దాటొద్దు...

- మొదటి పేజి తరువాయి

ఐఆర్జీసీ ప్రకటించింది. సౌదీ అరేబియాలోని రెండు అమెరికన్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌లపై, ఇజ్రాయెల్ సైనిక సామగ్రి రవాణా చేస్తున్న ఓడపై కూడా కచ్చితమైన దాడులు చేశామని తెలిపింది. పౌర లక్ష్యాలపై తాము దాడి చేయబోమని, కానీ తమ పౌర సదుపాయాలపై దాడులు జరిగితే మాత్రం వెనక్కి తగ్గేది లేదని, ప్రతీకారం తీర్చుకుంటామని తేల్చిచెప్పింది.

మధ్యప్రాచ్యం ప్రాంతంలోని ఆయిల్, గ్యాస్ సౌకర్యాలను సంవత్సరాల తరబడి పనిచేయకుండా నాశనం చేయగలమని కూడా ఇరాన్ బెదిరించింది. అమెరికా మిత్రదేశాల విషయంలో ఇప్పటివరకు తాము సంయమనం పాటించామని, ఇకపై ఆ నియంత్రణలు ఉండవని స్పష్టం చేసింది. మంగళవారం తన సోషల్ మీడియా ఖాతాలో ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. "ఈ రాత్రికి ఒక నాగరికత అంతరించిపోతుంది. అది తిరిగి ఎప్పటికీ పునరుద్ధరించబడదు. అలా జరగాలని నేను కోరుకోవడం లేదు, కానీ బహుశా అదే జరుగుతుంది," అని పేర్కొన్నారు. ఇరాన్‌లో సంపూర్ణ పాలన మార్పు జరగనుందని, వివేకవంతులైన నేతలు అధికారంలోకి వస్తే అద్భుతాలు జరగవచ్చని ఆయన వ్యాఖ్యానించారు. "ప్రపంచ చరిత్రలోనే ఇది అత్యంత కీలకమైన క్షణాలలో ఒకటి. 47 ఏళ్ల ఇరాన్ దోపిడీ, అవినీతి, మరణాలకు ముగింపు పలకాల్సిన సమయం వచ్చింది" అని ట్రంప్ అన్నారు.

ట్రంప్ హెచ్చరికలకు ఇరాన్ కూడా అంతే దీటుగా బదులిచ్చింది. ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బకాయి మాట్లాడుతూ.. "పశుబలం ప్రదర్శించే తర్కం ఓడిపోవడం ఖాయం. మా నాగరిక దేశ సంస్కృతి, తర్కం, విశ్వాసాల శక్తి కచ్చితంగా గెలుస్తుంది. మా హక్కులు, ప్రయోజనాలను కాపాడుకోవడానికి మా సర్వశక్తులూ ఒడ్డుతాం. ఇరాన్ గెలుస్తుంది," అని ఆయన ధీమా వ్యక్తం

చేశారు.హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవాలని, కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు గడువు విధించిన నేపథ్యంలో ఈ హెచ్చరికలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇరాన్ ఆయిల్ ఎగుమతుల్లో 90 శాతం జరిగే ఖర్గ్ దీవిపై అమెరికా దాడులు చేసింది. గతంలో ఈ దీవిపై బాంబులు వేస్తామని ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే.

## రాబోయే 48 గంటలు ఇళ్ల నుంచి అడుగు బయటపెట్టొద్దు..

ఈ రాత్రి తాము చేయబోయే దాడులతో ఓ నాగరికత ముగిసిపోతుందని, ఈ రాత్రి ప్రపంచ చరిత్రలో కీలక ఘట్టంగా నిలిచిపోతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ కు తీవ్ర హెచ్చరిక జారీ చేయడం పట్ల భారత కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇరాన్‌లో నివసిస్తున్న భారత పౌరుల భద్రతపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం అత్యవసర హెచ్చరికలను జారీ చేసింది. రాబోయే 48 గంటల పాటు భారతీయులందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడివారు అక్కడే ఇళ్లకు పరిమితం కావాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన డెడ్‌లైన్ సమీపిస్తుండటంతో ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఈ హెచ్చరికలను భారతీయులందరూ తక్షణం పాటించాలని ప్రభుత్వం కోరింది.రాయబార కార్యాలయం జారీ చేసిన సలహాలో పలు కీలకమైన సూచనలు ఉన్నాయి. "తదుపరి 48 గంటల పాటు మీరు ఎక్కడ ఉన్నారో అక్కడే ఉండండి. అనవసరంగా బయటకు రావద్దు. ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, సైనిక స్థావరాలు, ప్రభుత్వ కార్యాలయాలు వంటి సున్నితమైన ప్రాంతాలకు పూర్తిగా దూరంగా ఉండాలి. బహుళ అంతస్తుల భవనాల్లో నివసించే వారు పై అంతస్తుల్లో ఉండవద్దు" అని స్పష్టం చేసింది. అత్యవసరంగా రహదారి ప్రయాణాలు చేయాల్సి వస్తే, తప్పనిసరిగా రాయబార కార్యాలయ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించింది. ఇప్పటికే ఎంబసీ ఏర్పాటు చేసిన వసతి గృహాలు, హోటళ్లలో ఉన్నవారు తమ గదులను విడిచి బయటకు వెళ్లవద్దని, అధికారులతో నిరంతరం టచ్‌లో ఉండాలని కోరింది. హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవాలని లేదా ఒప్పందానికి రావాలని, లేనిపక్షంలో ఏప్రిల్ 7-8 తేదీల్లోగా ఇరాన్‌లోని విద్యుత్ ప్లాంట్లు, వంతెనలపై తీవ్ర దాడులు తప్పవని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ రాత్రికి ఇరాన్ జాతి మొత్తం తుడిచిపెట్టుకుపోతుందని కూడా ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. ఈ క్రమంలోనే భారత ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. ఇరాన్‌లో ఉన్న విద్యార్థులు, వ్యాపారులు, యాత్రికులు సహా భారతీయులందరి భద్రతకే తమ ప్రథమ ప్రాధాన్యత అని ప్రభుత్వం స్పష్టం చేసింది.

అత్యవసర సహాయం కోసం రాయబార కార్యాలయం 24 గంటలూ పనిచేసేలా ప్రత్యేక మొబైల్ నంబర్లను (o989128109115, o989128109102, o989128109109, o989932179359) అందుబాటులోకి తెచ్చింది. అలాగే ఎశీఅర్.వష్ట్రఱ్ఖఅఏఎము.స్త్రశీజ.ఱఅ ఈ-మెయిల్ ద్వారా కూడా సంప్రదించవచ్చని తెలిపింది. పరిస్థితి వేగంగా మారే అవకాశం ఉన్నందున, పౌరులందరూ అధికారిక ప్రకటనలను నిరంతరం గమనిస్తూ ఉండాలని విజ్ఞప్తి చేసింది.

## ఈ రాత్రికి ఓ జాతి మొత్తం అంతమైపోతుంది... ఇరాన్ ప్రజలను దేవుడే కాపాడాలి: ట్రంప్

- మొదటి పేజి తరువాయి

పరిణామాలు తప్పవని హెచ్చరించారు. "ఈ రాత్రికే ఓ నాగరికత మొత్తం అంతమైపోతుంది, మళ్లీ తిరిగి తీసుకురాలేని విధంగా అంతరించిపోతుంది" అని ఆయన తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో పోస్ట్ చేశారు. "అలా జరగాలని నేను కోరుకోవడం లేదు, కానీ బహుశా అదే జరుగుతుంది" అని ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు. అయితే, ఇరాన్‌లో 'సంపూర్ణ పాలన మార్పు' జరిగి, వివేకవంతులైన, కొత్త ఆలోచనాపరులు అధికారంలోకి వస్తే విప్లవాత్మకమైన అద్భుతాలు కూడా జరగవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. "ఏం జరుగుతుందో ఎవరికి తెలుసు?" అని ప్రశ్నించారు.ప్రపంచ సుదీర్ఘ, సంక్లిష్ట చరిత్రలోనే ఇది అత్యంత కీలకమైన క్షణాలలో ఒకటని ట్రంప్ అభివర్ణించారు. 47 ఏళ్ల దోపిడీ, అవినీతి, మరణాలకు ఈ రాత్రితో ముగింపు పడుతుందని ఆయన పేర్కొన్నారు. "గొప్ప ఇరాన్ ప్రజలను దేవుడు ఆశీర్వదించాలి" అంటూ తన పోస్ట్‌ను ముగించారు. ట్రంప్ చేసిన ఈ తీవ్రమైన హెచ్చరిక వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటనే దానిపై అంతర్జాతీయ రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# స్వచ్ఛభారత్ మిషన్ ప్రారంభించిన మంత్రి సంధ్యారాణి



**సాలూరు పెన్ పవర్ ఏప్రిల్ 07:** సాలూరు డంపింగ్ యార్డ్ లో రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి జీ సంధ్యారాణి మంగళవారం ఉదయం స్వచ్ఛభారత్ మిషన్ను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని మున్సిపాలిటీల్లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమానికి కంకణం కొట్టుకున్నారని అన్నారు. డంపింగ్ యార్డ్ లో వ్యర్థ పదార్థాలను శుభ్రం చేసే మిషన్ ను ప్రారంభించి తడి చెత్తను పొడి చెత్తను వేరుచేసి సేంద్రీయ ఎరువుగా తయారుచేసి రైతులకు అందజేస్తామని డంపింగ్ యార్డ్ లో పువ్వుల మొక్కలకు ఎరువును వినియోగించుకోవచ్చునని అన్నారు అప్పటిలో సాలూరు మున్సిపాలిటీ రాష్ట్ర చరిత్రలో మొదటి స్థానం రావడం జరిగిందని అన్నారు. సాలూరు మున్సిపల్ కమిషనర్ టి రత్నకుమార్ సేనిటీ ఇన్స్పెక్టర్ ఎల్ బాలకృష్ణ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతము చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమానికి సాలూరు మున్సిపల్ అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు టిడిపి పట్టణ అధ్యక్షులు నిమాది తిరుపతిరావు. పాచిపంట టిడిపి పార్టీ అధ్యక్షులు యుగంధర్ సాలూరు రూరల్ టిడిపి అధ్యక్షులు ఆమదాల పరమేశ్వర రావు తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# షార్ట్ ఫాల్ ప్లాన్ తో బిల్డింగ్ కట్టిస్తున్న ఏసీపీ రామలింగేశ్వరరెడ్డి!

- పెందుర్తిలో అనుమతులేని బిల్డింగ్కు సహకరిస్తున్న ఏసిపి టీపిఓ!
- ప్రభుత్వ సర్వేనెం.123/2 స్థలములో నిర్మిస్తున్న బిల్డింగ్!
- దాదాపు 23 నెలలుగా అనుమతులు లేకుండా జరుగుతున్న నిర్మాణం!
- బిల్డింగ్ డాక్యుమెంట్ లపై స్థానికుల నుంచి పలు ఆరోపణలు!
- 23 నెలల్లో 3 సార్లు రీ సబ్మిట్ చేసిన డాక్యుమెంట్లు!
- ఏసిపి, టిపిఓ వ్యవహారాలపై పలు అనుమానాలు!





**పెందుర్తి, పెన్ పవర్, ఏప్రిల్ 7 :** పట్టణ ప్రణాళిక అనుమతులు లే(రా)కుండానే బిల్డింగ్ నిర్మాణం ఏసీపీ రామలింగేశ్వర్ రెడ్డి, టిపీఓ గోపన్న నిర్మాణం చేయిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పట్టణ ప్రణాళిక విభాగం, పెందుర్తి, పోలీస్ స్టేషన్ డౌన్, ప్రకాష్ నగర్, సచివాలయం 517, ప్రభుత్వ సర్వేనెం.123/2 లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణానికి అడ్డేది? పట్టించుకోవాల్సిన ఏసిపి, టిపిఓ మౌనం వహిస్తున్నారు. అక్రమ నిర్మాణదారుడుకు సలహాలు, సూచనలు అందిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు, ఓ స్థానికంగా అధికార పార్టీకి చెందిన వ్యక్తి, కొందరు జర్నలిస్టులతో కుమ్మక్కై తెర వెనక సూత్రధారులగా వ్యవహరిస్తూ దగ్గరుండి కట్టిస్తున్నా..టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించిన తీరు పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఈ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. అడ్డుకోవాల్సిన అధికారులే పూర్తి స్థాయిలో అక్రమ నిర్మాణాలకు సహకరిస్తూ తమకు తోచిన విధంగా అక్రమ కట్టడాలకు ప్రోత్సహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

అక్రమ కట్టడాలు పెంచిపోషించడంలోనూ అధికారులు రికార్డులు సృష్టిస్తున్నారు. ఎక్కడ అక్రమ నిర్మాణాలు చేపట్టినా వెంటనే కూల్చివేస్తున్నామని చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఇందుకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. అనుమతులు లేకుండానే నిర్మాణం జరుగుతున్న టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ముడుపుల మత్తులో ఉన్నారా అనే సందేహం కలగక మానదని ఈ నిర్మాణం చూస్తే తెలుస్తుంది. బిఏ.నెం:1086/2079/బి/జెడ్8/ఈజిఈ/2024, పెందుర్తి, జి.వి.ఎం.సి., జోన్-8, వార్డ్ నెం.96, ప్రకాష్నగర్ ప్రాంతం, పెందుర్తి (6)లో డోర్ నెం.15-46/1, సర్వే నెం.123/2 (బోర్డ్ స్టాండింగ్ ఆర్డర్ 21 ప్రకారం జారీ చేయబడిన పట్టా) గల ప్రస్తుత పాత భవనాన్ని తొలగించి, దాని స్థానంలో ప్రతిపాదిత స్టిల్ట్, గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తుల ఆర్.సి.సి. పైకప్పు గల నివాస భవన నిర్మాణ ప్రణాళికను చూపించే ప్లాన్. బిల్డింగ్ యజమాని ఏలిశెట్టి లక్ష్మి, భర్త వై.వి.నరసింహరావు (లేట్) వ్యక్తిగత నివాస భవనం కోసం అనుమతులిచ్చిన భూమి పక్క ప్రభుత్వ భూమేనని స్థానికులు చెప్తున్నారు.

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్, టౌన్ ప్లానింగ్ విభాగానికి మే 11, 2024లో బిల్డింగ్ అనుమతుల కోసం ఆన్లైన్ దరఖాస్తు పెట్టారు. అప్పటి నుంచి నేటివరకు సుమారు 23 నెలలు కావస్తున్నా.. ఇప్పటికీ బిల్డింగ్ అనుమతులు రాలేదంటే బిల్డింగ్కు సంబంధించిన డాక్యుమెంట్లు, పత్రాల్లో అనేక లోపాలు ఉన్నట్లు టౌన్ప్లానింగ్ అధికారుల విశ్వసనీయ సమాచారం. అంతేకాకుండా అనుమతులు కోసం 23 నెలలు నుంచి సుమారు మూడు సార్లు డాక్యుమెంట్స్ రీ సబటట్మట్స్ చేశారు. ఈ బిల్డింగ్ అనుమతుల కోసం 23నెలలు కాలంలో వార్డు ప్లానింగ్ సెక్రటరీలు ఇద్దరూ, సర్వేయర్ అప్పన్నతో సహ టీపీఓలు తేజేశ్వరరావు, గోపన్న, పద్మ, ఏసీపీలు సభాన్ శాస్త్రి, రఘునాథరావు, డిటిసిపిలు పుష్ప ప్రియాంక, ఎంవివిఎస్ అన్నపూర్ణయ్య లాగిన్లోకి డాక్యుమెంటు వెరిఫికేషన్కు వెళ్లి, కూడా షార్ట్ఫాల్లో పెట్టారంటే, అనుమతుల కోసం సబ్మీట్ చేసిన పత్రాల్లో భారీగా అవకతవకలు జరిగాయని, అందువలనే అనుమతులు ఇవ్వకుండా షార్ట్ఫాల్లో పెట్టి, బిల్డర్తో మంతనాలు జరుపుతూ.. పర్మిషన్ లేకుండా భారీ బిల్లింగ్ నిర్మాణానికి ఏసిపి రామలింగేశ్వర్ రెడ్డి, టిపిఓ గోపన్న, సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ వరకు లక్షల్లో భారీ ముడుపులు తీసుకున్నారని స్థానికుల నుంచి ఆరోపణలుస్తున్నాయి. షార్ట్ ఫాల్లో అనుమతులు ఉంటే, ఎలాగా బిల్లింగ్ పనులు చేస్తున్నారో..గ్రేటర్ కమిషనర్ దృష్టి సారించాలని, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడానికి ఏర్పాటు చేసిన ఎన్ఫోర్స్మెంట్ టీంతో చర్యలు తీసుకోవడానికి పట్టణ ప్రణాళిక అధికారులు ఈ అక్రమ కట్టడంపై ఎందుకు నిర్లక్ష్యం వహించారో.. కమిషనరే తేల్చాలని స్థానికులు కోరుతున్నారు! మరికొన్ని వివరాలతో వచ్చే సంచికల్లో



# పలాసలో పెట్రేగుతున్న మట్టి మాఫియా

- రైతుల పేరుతో రియల్ ఎస్టేట్ వెంచర్లకు మట్టి తరలింపు.
- కళ్ళముందే జరుగుతున్న మౌనం వహిస్తున్న అధికారులు.



**పెన్ పవర్, పలాస. ఏప్రిల్ 07 :** పలాస మండలం మోదుగులపుట్టిలో మట్టి మాఫియా అక్రమాలకు అడ్డుకట్ట లేకుండా పోతుంది. బహిరంగంగానే మట్టిని వందల కొలది ట్రాక్టర్లతో తరలించుకు పోతున్న పట్టించుకునే నాదుడు కరువయ్యారు. దీంతో తాము ఆడిందే ఆట.. పాడిందే పాటగా మట్టి మాఫీయా ఆగడాలు సాగుతున్నాయి. రైతులు తమ పొలాలు లోతు చేసుకుంటున్నారంటూ చెప్పి తహశీల్దార్ కార్యాలయానికి దరఖాస్తులు చేసుకుంటూ వందలాది ట్రాక్టర్లతో మట్టిని వెంచర్లకు, ఇటుక బట్టీలకు తరలిస్తున్నారనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. రెవెన్యూ అధికారులు కూడా సరైన పరిశీలన చేయకపోవడం వల్లనే ఈ అక్రమాలు కొనసాగుతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. దీంతో వాల్టా చట్టాన్ని బేఖాతరు చేస్తూ ప్రకృతి సంపదను రియల్ మాఫియా దోచుకుంటోందని తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఇదిలా ఉంటే, అనుమతులు లేకుండా మట్టిని అమ్ముకోవడం నిబంధనలకు విరుద్ధమని తహశీల్దార్ కళ్యాణ చక్రవర్తి స్పష్టం చేశారు. కేవలం పొలం గట్టుపై వేసుకునేందుకు మాత్రమే అనుమతులు ఇస్తామని, అక్రమంగా వెంచర్లకు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# సినీ ఫక్కీలో బంగారం షాపు లూటీ

- 750 గ్రాముల బంగారం చోరి
- జీఎస్టీ అధికారులమంటూ షాపులో ప్రవేశం
- వ్యాపారికి బేడీలు వేసి హుడాయించిన దొంగలు

-4లో

# నియోజకవర్గాల అభివృద్ధికి వేగం పెంచాలి



- పెండింగ్ పనులకు గడువు విధించిన కలెక్టర్
- ఎం. అభిషిక్త్ కిశోర్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 07 :**జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను నిర్దిష్ట కాలపట్టికలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమ స్యల పరిష్కారంలో శాఖల మధ్య సమన్వయం కీలకమని స్పష్టం చేశారు.మంగళవారం కలెక్ట రేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశం లో కలెక్టర్, నియోజకవర్గాల వారీగా సమస్య లు, అభివృద్ధి ప్రతిపాదనలు, చేపట్టిన చర్యలు, పెండింగ్ పనుల పురోగతిపై విస్తృతంగా చర్చిం చారు. ప్రజలకు తక్షణ ప్రయోజనం కలిగే విధం గా పనులను వేగవంతం చేయాలని సూచించా రు.భీమిలి నియోజకవర్గంలో కొనసాగుతున్న ముఖ్య ప్రాజెక్టులపై ప్రత్యేకంగా దృష్టి సారించిన కలెక్టర్, ఆర్టీసీ డిపో నిర్మాణం, మధురవాడలో పీహెచ్సీ భవనం, బీచ్ రోడ్ సుందరీకరణ, రహ దారుల విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మహిళా పారిశ్రామిక వేత్తలకు సెజ్ ద్వారా ప్రోత్సాహం అందించాలని సూచించారు.ఆనందపురంలో కొత్త అన్నా క్యాం టీన్ ఏర్పాటు, శాటిలైట్ సిటీ అభివృద్ధి, మధు రవాడలో సబ్స్టేషన్ నిర్మాణం, మత్స్యకారుల కోసం ల్యాండింగ్ సెంటర్ల ఏర్పాటు, కన్వెన్షన్ సెంటర్ నిర్మాణంపై అవసరమైన చర్యలు చే పట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

విశాఖ దక్షిణ నియోజకవర్గంలో అభివృద్ధి పను ల అమలులో వేగం పెంచాలని, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు, కాలువ పనులు పూర్తి చేయాలని తెలిపారు. గోకుల్ పార్క్ అభివృద్ధి, పాత షాపింగ్ కాంప్లెక్స్ తొలగింపు, టిడ్కో ఇళ్ల నిర్మాణం, కేజీహెచ్ అభివృద్ధి, స్లమ్ పునరావా స కార్యక్రమాలను నాణ్యతతో అమలు చేయా లని సూచించారు.ఇతర నియోజకవర్గాల్లో కూ డా అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, పెండింగ్ పనులపై స్పష్టమైన కార్యాచ రణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. విధానపరమైన సమస్యల పరిష్కారానికి వెంట నే ప్రతిపాదనలు పంపాలని తెలిపారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వే శ్వర నాయుడు, ఆర్డీఓ శేష శైలజ, జీవీఎంసీ ఏడీసీ సత్యవేణి సహా వివిధ శాఖల అధికా రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల్లో కాలువలు చెరువులు ఆర్ అండ్ బి స్థలాల్లో ఉన్న అక్రమ కట్టడాలను తొలగించాలి

- కలెక్ట కు వినతిపత్రం ఇచ్చిన
- ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరియు ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి సభ్యులు వంతల నాగేశ్వరరావు



**పాడేరు, పెన్ పవర్, ఏప్రిల్ 7:**ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపదృక్షుడు మరియు ఉత్తరాంధ్ర చెరువు ల పరిరక్షణ సమితి సభ్యులు.వంతల నాగేశ్వరరావు అధ్యర్యంలో అల్లూరి జిల్లాలో నూతనంగా జిల్లా కలెక్టర్ గ వచ్చిన . నీశాంతి .టి ని మర్యాద పూర్వకముగా కలువడం జరిగింది

నూతన కలెక్టర్ తో అల్లూరి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములు కాలువ లు చెరువు లు డ్రైనేజి లు =ఊదీ స్థలం లు కబ్జా లో ఉన్నవి అక్రమణాలు తొలగించి ప్రభుత్వము పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్(, జ్ఞా. ×ఙ ) డిపార్ట్మెంట్ వారు జారీచేసిన మెమో నెంబర్ 276 0941 సిపిఆర్ ఢ=ణ /ణ5/2025,తేదీ. 23/3/2025 న ఆదేశములనిసరించి జిల్లాలోని గ్రామపంచాయతీలలో పరిధిలోని వివిధ శాఖలకు సంబంధించిన ప్రభుత్వ భూములను గుర్తించి జిల్లా గెజిట్ చేయుటకు వివిధ శాఖలకు చెందిన తొమ్మిది మంది సభ్యులతో కూడిన హైపవర్ కమిటీ ఏర్పాటు చేయాలని వినతి సమర్పించడం అయినది అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ (జ్ఞాం. ×ఽ) డిపార్ట్మెంట్ వారు జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 188 తేదీ 21 /7 /2011 తేదీన జారీ చేసిన ఆదేశాలు అనుసరించి జిల్లాలో గల గ్రామపంచాయతీలో పరిధిలో గల వివిధ శాఖలు చెందిన ప్రభుత్వ భూములను గుర్తించడమే కాకుండా వాటిలోని అక్రమణాలు గుర్తించుటకు జిల్లా స్థాయిలో హై పవర్ కమిటీ ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆస్తులన్నింటిని గ్రామపంచాయతీలు తీసుకొస్తూ జిల్లా గజట్ చేయండి అని స్పష్టమైన ఆదేశాలున్నప్పటికీ సదరు ఆదేశాములపై అల్లూరి జిల్లా కలెక్టర్ ఎటువంటి చర్య తీసుకోలేదు దీనిపై సమాచార హక్కు చట్టం పరిరక్షణ సమైక వేదిక సంఘం వారు ఏపీ హైకోర్టులో వేసిన పిల్ నెంబర్ ఞజూ(జూఅశ్రీ )47 ఆఫ్ 2025 తేదీ 5/3/2025 తేదీన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు అనుసరించి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు మరియు అన్ని జిల్లా పంచాయతీ అధికారులకు లేఖ నెంబర్. మెమో చీఠ 2760941సిపిర్ ఢ=ణ/ణ5/2025 23/3/2025 జారీ చేసిన ఆదేశాలు ఇచ్చియున్నారు సదరు ఆదేశాలు అనుసరించి అల్లూరి జిల్లాలో గల గ్రామ పంచాయతీలలో ఉన్న వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వం భూములు గుర్తించి వాటిలో ఆక్రమణలు గుర్తించి ఆక్రమణ దారులను గుర్తించి ఆక్రమణలు జరిగితే తొలగించడం అలాగే సదరు ప్రభుత్వ భూములు అన్నియు పర్యవేక్షణ కొరకు గ్రమ పంచాయతీ లకు అప్పగించుటకు జిల్లా గెజిట్ చేయుటకు వివిధ శాఖ లకు చెందిన 9 మంది సభ్యులు తో కూడిన హై పవర్ కమిటీ వెంటనే ఏర్పాటు చెయ్యాలి అని కోరుతూ జిల్లా లో ప్రభుత్వ భూములు గుర్తించుటకు అడంగల్ రికార్డును ఒక్కటే కాకుండా రి సెటిల్ మెంట్ రిజిస్టర్ రికార్డ్ లేదా సర్వే పెయిర్ అడంగల్ రికార్డ్ లను పాత విలేజ్ మ్యాప్ లను పూర్తి స్థాయి లో క్షునంగ పరిశీలించి ప్రభుత్వ ఆస్తులు గుర్తించి భూ కబ్జాలు లు భూమి దందా నివారణకు చర్యలు తీసుకోవాలి అని వినతిపత్రం ద్వారా తెలియజేయడం జరిగింది స్పందించిన అల్లూరి జిల్లా కలెక్టర్ అర్జీని పరిశీలించి తప్పకుండ విచారణ జరిపి చర్యలు తీసుకొంటామని అల్లూరి జిల్లా ఈ ఈ

తో విచారణ జరిపిస్తాను అని ఈ ఈ తో సమన్వయం తో సహకరించగలరు అని అన్నారు

ఈ కార్యక్రమం లో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కమిటీ సభ్యులు కొర్ర మల్లమ్మ చెండా లోహితను జిల్లా కమిటీ సభ్యులు సమరెడ్డి సింహాద్రి డి ఎం రిటైర్డ్

ఏపి ఎఫ్ డీ సి .సోమేల బాలరాజు సోమేల కళ్యాణ్ కుమార్ తదితరులు పాల్గొవడం జరిగింది

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# సినీ ఫక్కీలో బంగారం షాపు లూటీ







- 750 గ్రాముల బంగారం చోరీ
- జీఎస్టీ అధికారులమంటూ షాపులో ప్రవేశం
- వ్యాపారికి బేడీలు వేసి హుడాయించిన దొంగలు

**పెన్ పవర్, పలాస. ఏప్రిల్ 07 :** పలాస పట్టణంలో సిని పక్కీలో జరిగిన బంగారం షాపు దోపిడీ ఘటన అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. నిత్యం రద్దీగా ఉండే కాశీబుగ్గ నడిబొడ్డున ఉన్న నిత్యానంద నగరలో మంగళవారం మధ్యాహ్నం వెంకటేశ్వర జ్యుయలరీ షాపులో సినీ పక్కిలో బంగారం షాపు లూటీ జరిగింది. షాపు యజమాని కిల్లం శెట్టి రామకృష్ణ చేతికి బేడీలు వేసి మరీ దోపిడీకి పాల్పడ్డారు దుండగులు. ప్రాథమిక సమాచారం ప్రకారం కాశీబుగ్గ బస్టాండ్ కు కోత వేటు దూరములో ఉన్న ఈ బంగారు షాపులో యజమానితో పాటు ఒకరిద్దరూ వర్కర్స్ మాత్రమే ఉంటారు ముందుగా రెక్కీ నిర్వహించిన మీదట దొంగలు 4 ద్విచక్ర వాహనాలపై 8 మంది షాపు సమీపానికి చేరుకున్నారు అందులో నలుగురు షాపులోనికి ప్రవేశించి తాము జీఎస్టీ అధికారులు మని పరిచయం చేసుకోగా మిగతా నలుగురు ద్విచక్ర వాహనాలపై బయట ఉండగా, ఆసమయంలో షాపు వద్ద కస్టమర్లు ఎవరూ లేకపోవడంతో యజమాని రామకృష్ణకు తాను కూర్చున్న కుర్చీలోనే చేతికి బేడీలు వేసి 750 గ్రాముల బంగారాన్ని తమ బ్యాగుల్లో వేసుకొని బయట ఉన్న నలుగురు కలసి బైకులపై ఉడయించారు. ఘటన జరిగిన వెంటనే షాపు యజమాని కేకలు వేయడంతో పరిసర ప్రజలు చేరుకొని సమాచారాన్ని పోలీసులకు అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సిఐ వై రామకృష్ణ తన సిబ్బంది కలసి దొంగతనం జరిగిన విదానాన్ని క్షుణ్ణంగా పరిశిలించి, వేలి ముద్రలు సేకరించారు. అనంతరం సీసీ ఫుటేజీలను పరిశీలించారు. ఈ దొంగతనం వెనుక బిహారి ముఠా ఉందని వాళ్ల ప్రమేయంతో ఇది జరిగి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల కోసం జిల్లా అంతటా జల్లెడ చేపట్టారు. అయితే నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లోనే వరుస బంగారం దొంగతనాలు చోరీ కేసులు నమోదు అవుతున్నాయి ఇటీవల శ్రీనివాసా లాడ్జి జంక్షన్ లో ఒకే సమయంలో మూడు మెడికల్ షాపులలో దొంగతనాలు జరిగాయి సీసీ ఫుటేజీలు లభించిన ఇంతవరకు దొంగల ఆచూకీ లభించలేదు దీంతో పలువురు బంగారు హోల్సేల్ వర్తకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులకే సవాల్ విసిరే విధంగా దొంగల చర్యలు ఉంటున్నాయి. ఇలాంటి చర్యలు తరచూ జరుగుతున్న చోరుల ఆచూకీ లభించకపోవడం గమనార్హం.

## రాజముద్రతో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలతో రైతులకు గౌరవం

- నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి






**కురుపాం, పెన్ పవర్, ఏప్రిల్ 7 :**రైతు ఫోటోతో పాటు ప్రభుత్వ రాజముద్రను కలిగి ఉన్న నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేసి రైతుల గౌరవాన్ని ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరింత పెంచారని ప్రభుత్వ విప్ ద కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి అన్నారు. మంగళవారం నాడు పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం మండలం పెదగొత్తిలి గ్రామంలో నిర్వహించిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొని రైతులకు పాస్ పుస్తకాలను అందజేశారు. గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఫోటోతో జారీ చేసిన భూమి పాస్ పుస్తకాలను రద్దు చేసి, కూటమి ప్రభుత్వం రైతు ఫోటోతో పాటు ప్రభుత్వ రాజముద్ర, క్యూఆర్ కోడ్ కలిగిన నూతన పాస్ పుస్తకాలను జారీ చేయడం గర్వకారణమని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత భూముల రీ--సర్వే ప్రక్రియను పూర్తిచేసి, స్పష్టమైన హక్కులతో రైతులకు పాస్ పుస్తకాలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే అన్నారు. తమ భూమికి తమ ఫోటోతోనే పాస్ పుస్తకాలు అందడం వల్ల రైతులకు మరింత భరోసా, గౌరవం కలిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కె.వి.కొండయ్య, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంజిత్ కుమార్ నాయకో, మాజీ ఏఎంసి చైర్మన్ కోలా రంజిత్ కుమార్, స్థానిక మాజీ సర్పంచ్ లోకనాథం, తహసిల్దార్ జయ, నాయకులు కడాయి, శంకర్, సుకేష్ చంద్ర పండా , ప్రదీప్, సుబ్బలక్ష్మి, మంజువాణి మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ శాఖ అధికారులు, రైతులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రెండు తులాల కోసం వృద్ధురాలు హత్య... తమ్ముడు కొడుకే తుది ముట్టించాడు...




**చీపురుపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 07..**చీపురుపల్లి మండలం గొల్లల పాలెం గ్రామం నాకు చెందిన గొర్లె చిన్నప్పమ్మ (68) అనే వృద్ధురాలు ని రెండు తులాల బంగారం కోసం సొంత మేనల్లుడే హత్య చేసి ఊరు చివర్లో గల చెరువులో పాతిపెట్టిన ఘటన మంగళవారం స్థానికంగా సంచలనం రేపింది. చీపురుపల్లి డి.ఎస్.పి.ఎస్ రాఘవులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ శంకర్రావు ల సారాధ్యంలో ఈ సంఘటనకు సంబంధించి వివరించిన విషయాలు ఇలా ఉన్నాయి. చీపురుపల్లి మండలం గొల్లల పాలెం గ్రామానికి చెందిన వృద్ధురాలు చిన్నప్పమ్మ ఫిబ్రవరి నెల 23న ఇంటి నుండి కనబడకుండా పోయినట్లు ఆమె కుమార్తె అల్లుడు రెడ్డి పాపినాయుడులు ఫిబ్రవరి 27న చీపురుపల్లి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నారు. ఫిబ్రవరి 23 నుండి కనబడకుండా పోయిన చిన్నప్పమ్మను బంధువుల , తెలిసిన కుటుంబాల వద్ద ఆ నెల 26 వరకు వెతక సాగారు. ఈ క్రమంలో మృతురాలు సొంత మేనల్లుడైన ఎజ్జపురపు రమణ, అదే గ్రామానికి చెందిన చందకరమన కదలికల పైన గ్రామస్తులకు అనుమానం రావడంతో పోలీసులు ఆ దిశగా దర్యాప్తును కొనసాగించారు. దర్యాప్తులో భాగంగా నిందితులను అదుపులోకి తీసుకొని పోలీసులు ప్రశ్నించగా తామే ఈ హత్యకు పాల్పడినట్లు అంగీకరించడంతో మంగళవారం నాడు నిందితులతో పాటు శవాన్ని పాతిపెట్టిన స్థలానికి పోలీస్, అధికారులు, రెవెన్యూ, క్లూస్ బృందం తో పాటు ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ పోలీస్ లేబరేటరీ సిబ్బంది కూడా సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీశారు. బంధువుల సమక్షంలో మృతురాలని గుర్తించి హత్యా నేరముగా పరిగణించారు. పోలీసుల కథనం మేరకు ఫిబ్రవరి 23న మృతురాలిని ఇంటిలోనే సొంత మేనల్లుడైన ఎజ్జిపురపు రమణ, చందకర రమణ ఇద్దరు కలిసి మృతురాల్ని హత్య చేసి ఫ్లెక్సీల కవర్లో చుట్టి గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో గల చెరువులో పాతిపెట్టినట్లు పోలీసులు వెల్లడించారు. తమకున్న సమాచారం మేరకు ఇద్దరు నిందితులను కూడా రణస్థలం వద్ద అరెస్టు చేశామని సిఐ వివరించారు. ప్రాథమిక సమాచారం మేరకు నిందితులు దొంగిలించిన బంగారం తో పాటు, వారికి ఎవరెవరు సహకరించారు అనే అంశం పైన కూడా దర్యాప్తు చేస్తున్నామని వివరించారు. వ్యసనాలకు అలవాటు పడి ఈ ఘాతకానికి పాల్పడినట్లు పోలీసులు వివరించారు. ఈ మేరకు సీఐ శంకర్రావు ఆధ్వర్యంలో చీపురుపల్లి ఎస్సై దామోదర్ రావు, గరివిడి ఎస్సై లోకేష్, బుధ రాయవలసి ఎస్ఐ లోకేష్, గుర్ల ఎస్ఐ నారాయణరావు, పోలీస్ సిబ్బంది స్థలానికి చేరుకొని చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ డి ధర్మరాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జయప్రదం చేయండి





- ప్రకృతి ఆధారంగా పంటలు పండించడం అవసరం
- ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలి
- మనిషి జీవుల గూడులో ఒక భాగం
- జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ

**విశాఖ ఏప్రిల్ 7:(పెన్ పవర్)** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జయప్రదం చేయండి అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం మద్దిలపాలెం లో ఉన్న అక్షర ఇంగ్లీష్ మీడియం విద్యాసంస్థలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ప్రధానంగా ప్రకృతి ఆధారంగా పంటలు పండించడం, అదే ఆహారం భుజించడం ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. అంతే కాక రసాయనాల కాలుష్యం వల్ల అంతరించి పోతున్న మన రైతు నేస్తాలైన కప్పులు, పీతలు, బీ ఈటర్స్, కత్తెర పిట్టలు, పాలెం పిట్టలు ఇలా అనేక రకాల జీవులను కాపాడుకున్న వారమవుతామని అన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించితే అందరి ఆరోగ్యం కాడగలుతామనీ, సమస్త జీవరాశినీ జివించేందు ఉపకరిస్తుంది అని వివరించారు. మనిషి జీవుల గూడు నేయలేదు అని, భూమి మీద ఉన్న జీవుల గూడు లో ఒక భాగం అనే అంశం గుర్తుంచుకోవాలి అని కోరారు. అందుకే మనం ఆరోగ్యంగా ఉందాం, సమస్త జీవరాశినీ జివించేందు ఉపకరించే కార్యక్రమాలు నిర్వహిద్దామని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో శ్రీ భావన విద్యా నికేతన్ కరస్పాండెంట్ షణ్ముఖ కుమార్, అక్షర ఇంగ్లీష్ మీడియం విద్యాసంస్థ టీచింగ్ ఫ్యాకల్టీ వెంకటేష్, రత్నం, గ్రీన్ క్లైమేట్ టీం సమన్వయకర్త లు జె రాజేశ్వరి, ఐ కృష్ణ కుమారి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భూమి హక్కులపై చర్చలు రేకెత్తిస్తున్న



ల్యాండ్ టైటలింగ్ చట్టం గంటా విమర్శలు

**బిమిలి, పెన్ పవర్, ఏప్రిల్ 07. :** రైతుల భూమి హక్కులపై స్పష్టత తీసుకురావా లనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త విధా నాలపై రాజకీయ వాదోపవాదాలు కొనసాగుతు న్నాయి. ఈ నేపథ్యంలో భీమిలి ఎమ్మెల్యే ల్యాం డ్ టైటలింగ్ చట్టంపై విమర్శలు గుప్పించారు.

ఆనందపురం మండలం మామిడిలోవ పంచా యతీలో మంగళవారం నిర్వహించిన కార్యక్ర మంలో నవీకరించిన పట్టాదార్ పాస్ పుస్తకాల ను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా భూమి హద్దులు సహా పూర్తి వివరాలు అందించే విధంగా పాస్ పుస్తకాలను ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. తప్పులులేని పాస్ పుస్తకాలను ప్రతి నెలా భూ యజమానులకు అందిస్తున్నామని చెప్పారు.అయితే, వైసీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన ల్యాండ్ టైటలింగ్ చట్టం రైతుల్లో ఆందోళన కలిగించిం దని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయాల వల్ల రైతులు భూమి హక్కుల విషయంలో అనిశ్చితికి గురయ్యారని పేర్కొన్నారు.పట్టాదార్ పాస్ బుక్స్ మరియు సర్వే రాళ్లపై ఫోటోలు ముద్రించేందుకు సుమా రు రూ.700 కోట్ల వ్యయం చేయడం అనవసర మని ఆయన అభిప్రాయపడ్డారు. అదే నిధుల తో రెండు మెడికల్ కాలేజీలు, పది హైస్కూల్స్ నిర్మించవచ్చుని తెలిపారు. పూర్వీకుల నుంచి వచ్చిన భూమి పత్రాలు రైతులకు ఎంతో భావో ద్వేగంతో కూడుకున్నవని, వాటిపై చేసిన మా ర్పులు రైతుల మనోభావాలను దెబ్బతీశాయని అన్నారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కూడా ఆయన వ్యాఖ్యా నిస్తూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నప్పుడు భారీ అప్పులు ఉన్నాయని, అయిన ప్పటికీ ప్రస్తుతం ఉద్యోగులకు సమయానికి జీ తాలు చెల్లిస్తూ అభివృద్ధి పనులు కొనసాగిస్తు న్నామని చెప్పారు.బోని, ముచ్చర్ల, శిర్లపాలెం గ్రామాల్లో ఇనాం భూముల సమస్య పరిష్కారా నికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎస్. సూరిబాబు, ఎంపీడీఓ జానకి, జడ్పీటీసీ గాడు వెంకటప్పడు, స్థానిక నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు 6 మేకలు మృతి..

**గుమ్మలక్ష్మీపురం ఏప్రిల్ 07 పెన్ పవర్.**మండలంలో నెల్లికిక్కువ పంచాయతీ జోగిపురం గ్రామం మంగళవారం సాయంత్రం రైతు జీలకర్ర సాల్ట్.మేకలు పిడుగుపాటుకు మృతి చెందాయి.సాల్తీ తెలిపిన సమాచారం మేర రోజు లాగానే మేకలను మేపెందుకు బయటకు తీసుకువెళ్లాలని ఆ క్రమంలో సుమారుగా మూడు గంటల ప్రాంతంలో ఆకస్మాత్తుగా ఉరుములు మెరుపులతో వర్షం రావడంతో అక్కడే ఇరుక్కుపోయన్నారు. ఆ సమయంలోనే పెద్ద శబ్దంతో మేకల మీద పిడుగు పడిందని దాంతో ఆరు మేకలు అక్కడికక్కడే మృతి చెందాయని ఆయన తెలిపారు అదృష్ట సాతు తనకి ఏమీ కాలేదని తెలిపారు.





## శుభ్రమైన ఆంధ్ర కోసం శక్తివంతమైన అడుగు

- విశాఖ దక్షిణలో సానిటేషన్ వర్కర్స్‌కు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం






**విశాఖ దక్షిణ ఏప్రిల్ 7:(పెన్ పవర్)** విశాఖ దక్షిణ నియోజకవర్గంలోని 27 మరియు 29 వార్డుల్లో సానిటేషన్ వర్కర్స్ కోసం కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించబడింది. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ అధికారుల ఆహ్వానం మేరకు రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బుచ్చ రాము రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా సానిటరీ వర్కర్స్ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వారి విధి నిర్వహణలో పాటించాల్సిన నియమాలు మరియు మెరుగైన పనితీరు కోసం అవసరమైన మార్గదర్శకాలను ఆయన వివరించారు.

ఈ కార్యక్రమంలో 27వ వార్డు సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు , 29వ వార్డు సానిటరీ ఇన్స్పెక్టర్ రాజు , అలాగే నెల్లి కనకరాజు, గుజ్జి గణేష్, ఎస్. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోలమాంబ అమ్మవారిని దర్శించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దంపతులు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 07 :**విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గ శాసనస భ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ మరియు ఆయన సతీమణి పద్మజ దంపతులు శ్రీ పోలమాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన వారు సంప్రదాయం ప్రకారం చీర, సారె, పసుపు, కుం కుమలను సమర్పించి మొక్కులు చెల్లించుకు న్నారు.ఈ సందర్భంగా ఆలయ అంతరాలయం లో అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ ఈవో రాజ్ గోపాల్ రెడ్డి వారు ఎమ్మెల్యే దంపతులకు అమ్మవారి చిత్ర పటం, ప్రసాదాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ పోలమాంబ అమ్మవారి కృపతో భక్తుల కోరికలు నెరవేరుతాయని విశ్వాసం వ్య క్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బం ది, అర్చకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# నిర్దేశిత గడువులో ప్రాజెక్టులు పూర్తి చేయాలి







- వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్ , ఏప్రిల్ 07 :**వి ఎం ఆర్ డి ఎ పరిధిలో చేపడుతున్న అభి వృద్ధి పనులు నిర్దేశిత గడువులో పూర్తవ్వాల ని, ఉద్యోగులు అంకిత భావంతో విధులు ని ర్వర్తించాలని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణ వ్ గోపాల్ సూచించారు.మంగళవారం వీఎం ఆర్‌డీఏ సమావేశ మందిరంలో మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ తో కలిసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ఇంజనీ రింగ్ విభాగంలో అర్హత కలిగిన సిబ్బందికి ఇటీవల పదోన్నతులు కల్పించినట్లు తెలిపారు. దీనితో ఉద్యోగులు మరింత బాధ్యతతో పని చేసి సంస్థ ప్రతిష్టను పెంచాలని కోరారు. అన్ని ప్రాజెక్టులను నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ గడువులో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

ప్రత్యేకంగా పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, కన్వె న్షన్ సెంటర్ల నిర్మాణం, రహదారుల అభివృద్ధి, కార్యాలయ నిర్వహణ వంటి పనులను నిరం తరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశిం చారు.మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ మాట్లాడుతూ, ప్రస్తుతం అమలు చేస్తున్న మౌలి క వసతుల ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించిన ట్లు తెలిపారు. పనులు వేగవంతం కావడానికి విభాగాల మధ్య సమన్వయం పెంచుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో ముఖ్య ఇంజనీర్ వినయ్ కుమార్, ఎస్.ఈలు భవాని శంకర్, మధు తదితర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## సి ఎస్ ఆర్ గ్రామాన్ని అభివృద్ధి చేయండి




**పద్మనాభం, పెన్ పవర్ : , ఏప్రిల్ 07 ::** మండలంలోని కృష్ణాపురం గ్రామంలో ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి డిప్యూటీ కలెక్టర్ గోవిందరావు పాల్గొన్నారు. సర్వేనెంబర్1లో సుమారు 84 ఎకరాల ప్రభుత్వ భూమిని వారి చేసుకొనుటకు శ్రీ లక్ష్మీనరసింహ రాక్ సాండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి కి అనుమతి ఇవ్వడం కొరకు మంగళవారం ఆ గ్రామానికి సమీపంలో ఉన్న ఇటుక బట్టీల్లో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని రెవెన్యూ శాఖ అధికారులు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆ గ్రామానికి చెందిన కొంతమంది నాయకులు గ్రామాన్ని సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేయాలని కొంతమంది కోరారు. గ్రామంలో ఇప్పటికే మూడు నుండి నాలుగు క్వారీ ఉన్నాయని ఇప్పటివరకు ఎవరు కూడా గ్రామంలోని ఎటువంటి సహాయక పనులు చేపట్టలేదని సుంకర నారాయణరావు సుంకర పైడినాయుడు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు ఇప్పటికైనా గ్రామాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీరు రోడ్లు మురుగు కాలువలు వంటివి ఎప్పటికప్పుడు బాగుండేలా చూడాలని ఇవి బాగుంటేనే ప్రజల ఆరోగ్యంగా ఉంటారని కోరారు. కొంతమంది యువకులు జి అప్పలరాజు. కే త్రినాథ్ మా మా గ్రామానికి ఎటువంటి సహాయం చేయనక్కర్లేదు కానీ ఇక్కడ క్వారీలు ఏర్పాటు చేయడం వల్ల దాని నుండి వచ్చిన ధూళి దుమ్ము సౌండ్ పొల్యూషన్ వంటి వాటితో బెంబేలెత్తపోతున్నారని ఈ గ్రామంలో అందరూ పాడి పశువుల మీద మేకలు గొర్రెలు మేపుకొని జీవన సాగిస్తున్నారని అటువంటి వాటికి ఎటువంటి లోటుపాటలు లేకుండా ఉండాలని కోరారు ఈ ప్రాంతంలో క్వారీ పెట్టకూడదని నిరాకరించారు. ఈ క్వారీ ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంతంలో ఉన్న 35 మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని అధికారులు తెలిపారు. దీనివల్ల వ్యవసాయ పంటలు మామిడి దుమ్ము వల్ల పూర్తిగా వచ్చిన పూత పాడైపోతుంది.

## గొప్పలకు పోవద్దు.. తిప్పలు పడొద్దు

- ప్రభుత్వ బడుల్లో చేర్పించాలంటూ వినూత్న ప్రచారం



**పెన్ పవర్, పలాస. ఏప్రిల్ 07 :** ప్రభుత్వ పాఠశాలను వదిలి డబ్బులు పెట్టి బయటకు వెళ్లాలనుకునే తల్లిదండ్రులు, విద్యార్థులు ఒకసారి ఆలోచించండి లేనిపోని గొప్పలకు పోయి తిప్పలు పడొద్దు అంటూ వినూత్నంగా ప్రచారం చేపట్టారు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు. వజ్రపుకొత్తూరు మండలంలోని, నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కొత్త అడ్మిషన్లు కోసం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని లక్ష్మీదేవి పేట, కాశీ నగర్, వజ్రపుకొత్తూరు, కిడిసింగి ప్రాథమిక పాఠశాలకు వెళ్లి ప్రచారాన్ని నిర్వహించారు. ఆధునిక సాంకేతిక ఐఎఫ్పి ప్యానల్ తరగతి గదులు, సైన్స్ ప్రయోగశాల, విశాలమైన క్రీడా మైదానం, ఆంగ్ల మాధ్యమం విద్యతో పాటు ఉచితంగా యూనిఫామ్, బెల్ట్ , షూ, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, డిక్షనరీ, పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం, నాణ్యమైన బోధన అందించే సుశిక్షితులైన ఉపాధ్యాయులు కేవలం ప్రభుత్వ పాఠశాలకు మాత్రమే సాధ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.హేమారావు, విద్యాకమిటీ చైర్మన్ బి. లక్ష్మీపతి, ఉపాధ్యాయ సిబ్బంది పి. సోమేశ్వరరావు,కొయ్యల శ్రీనివాసరావు, మంగరాజు, గజేంద్ర, నారాయణ పాల్గొన్నారు.

# విశాఖ అభివృద్ధికి వినూత్న దిశా నిర్దేశం





అధికారులకు కలెక్టర్ స్పష్టమైన మార్గదర్శకాలు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 07 :**విశాఖపట్నం జిల్లాకు ఉన్న అంతర్జాతీయ గుర్తిం పు, ప్రతిష్టలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులకు సూచించారు. జిల్లా అభి వృద్ధి, ప్రజా సేవల మెరుగుదల, విభాగాల మ ధ్య సమన్వయం అంశాలపై మంగళవారం కలెక్ట రేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన కీలక మార్గదర్శకాలు జారీ చేశారు.జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీఎఫ్‌వో రవీందర్ ధామతో కలిసి నిర్వహించిన ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి అధికారి తమ శాఖ కు సంబంధించిన అంశాలను నేరుగా తన దృ ష్టికి తీసుకురావాలని సూచించారు. మధ్యవర్తు ల అవసరం లేకుండా సమర్థవంతమైన కమ్యూనికేషన్ కొనసాగించాలని, అవసరమైతే ఎప్పుడైనా సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లా లో 100కు పైగా ప్రభుత్వ పథకాలు అమలవు తున్న నేపథ్యంలో, ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు. పని సమయాన్ని సక్రమంగా వినియోగిస్తూ, సుమారు 60 శాతం సాధారణ పనులకు, 40 శాతం వినూత్న ప్రాజె క్టులు, అభివృద్ధి లక్ష్యాలకు కేటాయించాలని సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలనే తమ ప్రాధాన్యతలుగా భావించి ముందుకు సాగాలని హితవు పలికారు.క్షేత్రస్థాయిలో సమస్యలను ముందుగానే గుర్తించి వేగంగా పరిష్కరించాలని, ప్రజల నుంచి ప్రతికూల స్పందన రాకుండా చర్య లు తీసుకోవాలని స్పష్టం చేశారు. అవసరమైతే తానే స్వయంగా జోక్యం చేసుకుంటానని హెచ్చ రించారు. కీపీఐల మెరుగుదల కోసం సరికొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు అమలు చేయాలని పేర్కొన్నారు.వైద్య రంగంలో డీఎంహెచ్‌వో, ఎన్ టీఆర్ వైద్య సేవల కోఆర్డినేటర్, డ్రగ్ కంట్రోల్, ఫుడ్ సేఫ్టీ విభాగాల మధ్య సమన్వయం పెం చాలని సూచించారు. లబ్ధిదారుల పథకాల అమలులో బ్యాంక్ లింకేజీని పెంపొందించేం దుకు లీడ్ బ్యాంక్‌తో సమన్వయం చేసుకోవా లని ఆదేశించారు.పర్యాటకం, రెవెన్యూ, సివిల్ సప్లైస్, డిజిటల్ సేవలు, మౌలిక వసతులు, విద్య, ఆరోగ్యం వంటి అన్ని రంగాల్లో సమగ్రంగా పనిచేయాలని చెప్పారు. భోగాపురం ఎయిర్ పోర్ట్‌కు అనుసంధానంగా విశాఖ నుంచి ఏసీ బస్సు సర్వీసులపై అధ్యయనం చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. దక్షిణ ని యోజకవర్గంలో రైతు బజార్ ఏర్పాటు విష యంపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.

సచివాలయ వ్యవస్థ ప్రాధాన్యతను గుర్తించి ప్రజలకు మరింత విస్తృత సేవలు అందించాల ని, విశాఖపట్నం జిల్లాను రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయు డు సహా వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## షిలానగర్‌లో ఈఎస్ఐ ఆసుపత్రి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే పల్లా






-- 90 శాతం నిర్మాణం పూర్తి, త్వరలో సేవలు ప్రారంభం

**గాజువాక : పెన్ పవర్, ఏప్రిల్ 07:**నియోజకవర్గ పరిధిలోని షిలానగర్‌లో నిర్మాణంలో ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రి పనులను గాజువాక శాసనసభ్యుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం పార్లమెంట్ సభ్యుడు ఎం. శ్రీభరత్‌తో కలిసి ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు.

ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, సుమారు 6.45 ఎకరాల విస్తీర్ణంలో రూ.400 కోట్ల వ్యయంతో అత్యాధునిక సదుపాయాలతో ఈ ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ప్రస్తుతం నిర్మాణ పనులు సుమారు 90 శాతం పూర్తయ్యాయని పేర్కొన్నారు.

పనుల నాణ్యత, పురోగతి, సమయపాలనపై అధికారులతో సమగ్రంగా చర్చించిన వారు, నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా పనులను వేగవంతం చేసి గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. వచ్చే రెండో నెలలోపు పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

అలాగే, ఆసుపత్రిలో వైద్య సిబ్బందికి అవసరమైన వసతులను త్వరితగతిన అందుబాటులోకి తీసుకువచ్చి, మరికొద్ది రోజుల్లోనే వైద్య సేవలు ప్రారంభించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

ఈఎస్ఐ ఆసుపత్రి ప్రారంభమైతే గాజువాకతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు, ముఖ్యంగా కార్మిక వర్గాలకు అత్యుత్తమ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

ఈ సందర్భంగా నిర్మాణ పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేస్తూ, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ సమయానికి పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశించారు.

# యారాడలో ఫిషింగ్ జట్టి నిర్మాణానికి ప్రణాళికలు

**గాజువాక పెన్ పవర్, ఏప్రిల్ 07**:మత్స్యకారుల చిరకాల వాంఛ నెరవేరబోతోంది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత యారాడలో ఫిషింగ్ జెట్టి నిర్మాణానికి ఐదు శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యుడు ,పల్లా శ్రీనివాసరావు పరిశీలించారు . ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ వేటకు వెళ్లే సమయంలో మత్స్యకారులకు ఎదురయ్యే ప్రమాదాలను తగ్గించి, వారికి పూర్తి భద్రత కల్పించడమే ఈ జెట్టి నిర్మాణ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టులను పునరుద్ధరించి, మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక అంశాలను తక్షణమే పూర్తి చేసి, సమగ్ర ప్రాజెక్టు నివేదికను డి పి ఆర్ సిద్ధం చేయాలని అధికారులను పల్లా ఆదేశించారు. యారాడను మత్స్యకార రంగ అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## స్వామి గ్యాస్ ఏజెన్సీ ఆకస్మిక తనిఖీ

- ఏ వినియోగదారులకు గ్యాస్ నిరంతర సరఫరాకు ఆదేశం
- జెసి సేధు మాధవన్



**విజయనగరం టౌన్, పెన్ పవర్,ఏప్రిల్ 7:** వినియోగదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్. సేధు మాధవన్ మంగళవారం స్వామి గ్యాస్ ఏజెన్సీని ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఇటీవల ఏజెన్సీ మూతపడటంతో గ్యాస్ సరఫరాలో అంతరాయం ఏర్పడి వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే పరిస్థితుల నేపథ్యంలో, జెసి ఆకస్మిక తనిఖీ చేసి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించి, అందుబాటులో ఉన్న సిలిండర్లను భౌతికంగా సరి చూసారు. గత నెల 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు కొన్ని కారణాల వల్ల డీలర్ షాపు తెరవకపోవడం వలన సరఫరా వ్యవస్థలో అంతరాయం ఏర్పడినట్లు జేసీ గుర్తించారు. దీనిపై సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తూ, సమస్య పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీఎల్) అధికారులతో సంప్రదించి, అదనపు గ్యాస్ సిలిండర్లు తక్షణం అందుబాటులోకి తెచ్చేందుకు అవసరమైన నిధులను చెల్లించాలని డీలర్‌ను ఆదేశించారు. గ్యాస్ కొరకు వినియోగదారులు కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా, ప్రతి వినియోగదారుడి ఇంటికే డోర్ డెలివరీ వ్యవస్థను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. వినియోగదారుల సౌకర్యం మరియు నిరంతర సరఫరా ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొన్న జేసీ, ఏజెన్సీలు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలలో జేసీతో పాటు సీఎస్‌డీటీ ఏ. రామారావు పాల్గొన్నారు.

## ఎంపీడీవో ను సన్మానించిన తాజా మాజీ సర్పంచ్ దంపతులు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 7:**మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) బిహెచ్వి రమణబాబును వంచుల గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ వనపల కాసులమ్మ, ఆమె భర్త రాజేష్ దంపతులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు ఎంపీడీవో రమణబాబుకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి తమ అభినందనలు తెలిపారు. వంచుల పంచాయతీకి స్పెషల్ ఆఫీసర్‌గా నియమితులైన ఆయన సేవలు గ్రామ అభివృద్ధికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో స్థానికులు, కార్యాలయ సిబ్బంది పాల్గొని ఎంపీడీవోకు శు భాకాంక్షలు తెలియజేశారు.

# కొండపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించండి

**టెక్కలి , పెన్ పవర్ ఏప్రిల్ 7 :** కోటబొమ్మాలి మండలం లోని కొండపేట లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మత్తులు చేస్తామని ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాన్ని ఎప్పుడు లోగా అమలు చేస్తారని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి. గోవిందరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి హనుమంతు ఈశ్వరరావు లు ప్రశ్నించారు. కోటబొమ్మాలి మండలం జగన్నాధపురం లో మంగళవారం కొండపేట లిఫ్ట్ ఇరిగేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కొండపేట లిఫ్టు పరిధిలో 22 గ్రామాలలో 2,500 ఎకరాలు గత ఆరు సంవత్సరాలుగా లిఫ్ట్ మరమ్మత్తులు లేని కారణంగా నీరు లేక రైతాంగం తీవ్రమైన నష్టానికి గురౌతుందని ఆవేదన వ్యక్తం చేశారు. లిఫ్ట్ ఇరిగేషన్ నీరు రాకపోవడంతో పంటలు పండక రైతాంగం తీవ్ర నష్టాన్ని గురవుతుందని అన్నారు. పంటలు పండక పోవడంతో రైతులు, వ్యవసాయ కూలీలు పొట్ట చేత పట్టుకొని సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు వస్తే పంటలు పండుతాయని, వలసలు నివారించబడతాయని వారన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నాసిరకమైన పనులు చేయడంతో 2019లో ప్రారంభమైన లిఫ్టు 2020 కే మరమత్తులతో మూత పడిందని గుర్తు చేశారు. లిఫ్ట్ ఇరిగేషన్ కి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిధులు కేటాయించడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించకపోతే ఈ ఏడాది కూడా రైతులు నీరు లేక నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం రైతులకు ఎందుకు నీరు ఇవ్వడం లేదని ప్రశ్నించారు, ఇదేనా అభివృద్ధి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లిఫ్టు నిధులు కేటాయించి వెంటనే టెండర్లు పిలవాలని లేనియెడల ప్రజల మద్దతుతో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లిఫ్ట్ ఇరిగేషన్ జలసాధన కమిటీ నాయకులు సనపల నారాయణరావు, గుంట అప్పన్న ,సింగూరు సనపల నరసింహులు, గజపతి గుంట ,రూపవతి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.




# యుద్ధం వద్దు - శాంతికావాలి

- గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి




**పెన్ పవర్, పలాస. ఏప్రిల్ 07:** యుద్ద వద్దు శాంతే ముద్దంటూ పలాస తహశీల్దార్ కార్యలయం ఎదుట సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ అధ్వర్యంలో ప్రజాసంఘాల సమన్వయంతో ధర్నా నిర్వహించి అనంతరం డిప్యూటీ తహశీల్దార్ కు వినతి పత్రం అందజేసారు.

ప్రపంచ స్థాయిలో అమెరికన్ సామ్రాజ్యం, ఇజ్రాయిల్ జోడీగా ఇరాన్, క్యూభా లాంటి దేశాలపై యుద్ధం ప్రకటించి, ప్రాణ నష్టం, ఆస్తి నష్టంతో చిన్న చిన్న దేశాలు సంక్షోభంలో కూరికి పోయి, అల్లాడి పోతున్నాయని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయుకులు మండి పడ్డారు. దీనితో పాటుగా ప్రపంచ దేశాలతో పాటు బారత దేశం అత్యధికంగా కార్మిక రంగం సంక్షోభంలో కూరకుపోయిందని . వేల మంది ఉద్యోగస్తులు తిరిగి భారతకు పయనమై రోడ్డున పడ్డారు. దీన్ని ప్రభావంతో గ్యాస్ , పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగి పోయి, నిత్యరసర వస్తువుల ధరలతో భారత ప్రభుత్వం పూర్తిస్థాయి సంక్షోబంలో కూరుకుపోయింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సుపరిపాలన అందించడంలో విఫలమైంది. కార్మిక రంగం పూర్తిగా రోదనపడిందని, పెద్ద పెద్ద పట్టణాలలో గ్యాస్ అందక హెటల్లు మూసివేసిన పరిస్తితులను ఎదుర్కొంటుంన్నామని అన్నారు. ఇటువంటి పరిస్తితుల్లో మేమున్నామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరోసా బాధ్యతా రహిత్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు, రాష్ట్రకమిటీ సభ్యులు మద్దిల రామారావు, ఎఐసిసిటియు జిల్లా నాయకులు కుత్తుం దుష్యంత్, రైతుసంఘం జిల్లా నాయకులు పోతనపల్లి అప్పారావు, ఎఐసిసిటియు పలాస పట్టణ నాయకులు పిన్నింటి నాగేశ్వరరావు, కుత్తుం లోకనాదం, మామిడి వెంకటరావు, మద్దిల రాజారావు, గేదెల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ నాటికి ఇల్లు నిర్మాణాలు పూర్తి చేయాలి....

- జిల్లా గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. శ్రీనివాసరావు.....
- త్వరలో పలు మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి.....
- మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు





**నాతవరం,పెన్ పవర్ (ఏప్రిల్ 07):** మండల కేంద్రమైన నాతవరంలో గల జగనన్న కాలనీలో ఇంకా ఇల్లు నిర్మాణాలు పూర్తి చేయలేని లబ్ధిదారులు వచ్చే సెప్టెంబర్ నెల నాటికి ఇల్లు నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. శ్రీనివాస్ కోరారు.మంగళవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో హౌసింగ్ లబ్ధిదారులకు వివిధ దశలలో ఉన్న ఇల్లు నిర్మాణాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశంలో హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎస్సీ,బీసీలకు అదనంగా 50 వేల రూపాయలు ఎస్టీలకు అదనంగా 75 వేల రూపాయలు అదనంగా ప్రభుత్వం సాయం అందిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకొని త్వరగా ఇల్లు నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. అంతేకాకుండా ఇల్లు నిర్మాణాలు చేస్తున్న లబ్ధిదారులకు వెంటనే పేమెంట్లు కూడా అందిస్తున్నామని తెలిపారు.ఈ జగనన్న లేఅవుట్ కాలనీలో ఇల్లు నిర్మాణాలు పూర్తి చేసిన లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రెండు ఫ్యాన్లు,రెండు ట్యూబ్ లైట్లు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు మాట్లాడుతూ లబ్ధిదారులు ఎవరూ ప్రభుత్వం మంజూరు చేసిన ఇల్లును అమ్ముకోవద్దని కోరారు.త్వరలో ప్రభుత్వం జగనన్న కాలనీలో రోడ్లతోపాటు,మౌలిక వసతులు, సాగునీటి సౌకర్యం ఏర్పాటు చేస్తుందని దీంతో ఇక్కడ చేపట్టిన ఇల్లు విలువ బాగా పెరుగుతుందని పేర్కొన్నారు. ఎస్సీ,బీసీ,ఎస్టీలకు ప్రభుత్వం మంజూరు చేసిన డబ్బులే కాకుండా ఇప్పుడు అదనంగా ప్రభుత్వం ఇస్తుందని,లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి,మండల అభివృద్ధి అధికారి ఎం.సత్య శ్రీనివాస్ హౌసింగ్ డిఈ వి.విజయుడు,ఏఈ జోగారావు తదితరులు పాల్గొన్నారు.

## వంచుల తాజా మాజీ సర్పంచ్ దంపతులను ఘన సన్మానం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 7:**మండలంలోని వంచుల పంచాయతీ చెరపల్లి గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ వనపల కాసులమ్మ, ఆమె భర్త వైసీపీ నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షుడు రాజేష్ దంపతులను వైసీపీ శ్రేణులు, శ్రేయోభిలాషులు ఘనంగా సన్మానించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో దంపతులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కాసులమ్మ మాట్లాడుతూ సర్పంచ్‌గా తన ఐదేళ్ల పదవీకాలంలో తనకు అండదండలు అందించిన స్నేహితులు, శ్రేయోభిలాషులు, వైసీపీ నాయకులు, వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులను కూడా సన్మానించారు. కార్యక్రమానికి లొంజా గణపతి, పి.గంగరాజు, అరడ సత్తిబాబు, మాజీ ఉపసర్పంచ్ శ్రీధర్, జానకిరామ్, బంగారు రాజు, సుదర్శన్, చిట్టిబాబు, జోగిరాజు, లక్ష్మణరావు, శ్రీను, కొర్ర రఘునాథ్, కృష్ణంరాజు, కృష్ణమూర్తి, కొమ్ములు, మాజీ వార్డు సభ్యులు సోములమ్మ, కవడం ఈశ్వరమ్మ, వంతల చిలకమ్మ తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉద్యోగార్థుల నుంచి ఉద్యోగ సృష్టికర్తల దిశగా విద్యార్థులు





**జిల్లా స్థాయి ప్రాజెక్ట్ ఎక్స్‌పోలో ప్రతిభ చాటిన యువత**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 07 :**విశాఖపట్నం జిల్లా తొటగరువు జడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాలలో మంగళవారం జిల్లా స్థాయి ప్రాజెక్ట్ ఎక్స్‌పో విజయవంతంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ, ఎస్‌సీఈఆర్టీ మరియు ఉధ్యామ్ లెర్నింగ్ ఫౌండేషన్ సంయు క్తంగా చేపట్టిన ఎంటర్‌ప్రెన్యూరియల్ మైండ్‌సెట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ లో భాగంగా ఈ కార్యక్ర మాన్ని జిల్లా విద్యాశాఖ అధికారుల అనుమతి తో నిర్వహించారు.రాష్ట్ర స్థాయిలో ఎంపికైన 10 ప్రాజెక్టులను ఈ జిల్లా స్థాయి ఎక్స్‌పోలో ప్రదర్శిం చారు. విద్యార్థులు తమ సృజనాత్మకత, వినూ త్న ఆలోచనలను ప్రతిబింబించేలా ఉత్పత్తి ఆ ధారిత ప్రాజెక్టులను రూపొందించి, భవిష్యత్‌లో ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలు గా ఎదగాలనే సంకల్పాన్ని ప్రదర్శించారు.

ఈ పోటీల్లో అగనంపూడి జడ్‌పీహెచ్‌ఎస్ ప్రథ మ స్థానం సాధించగా, వెల్లంకి జడ్‌పీహెచ్‌ఎస్ ద్వితీయ స్థానంలో నిలిచింది.ప్రస్తుతం 9వ తరగతి విద్యార్థులకు ప్రతి శనివారం పాఠశా లల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తూ, వాస్తవ జీవిత సమస్యలను గుర్తించి వాటికి సృజనా. త్మక పరిష్కారాలు కనుగొనే దిశగా విద్యార్థుల ను ప్రోత్సహిస్తున్నారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం ఉద్యోగాలకే పరిమితం కాకుండా, ఉద్యోగాలను సృష్టించే నాయకులు గా ఎదగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించా లంటే ఇలాంటి కార్యక్రమాలు అవసరమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సి.హెచ్. రవీంద్రబాబు, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ లక్ష్మి, జిల్లా సైన్స్ ఆఫీసర్ రాజారావు, జిల్లా మేనేజర్ కే.నరేష్, స్టేట్ లీడ్ సుశాంత్ పాల్గొన్నారు. జ్యూరీ సభ్యులుగా డైట్ లెక్చరర్ శ్రీధర్, శ్రవణ్, నాగేశ్వరరావు కృష్ణ కాలేజీ పాల్గొ ని ప్రాజెక్టులను మూల్యాంకనం చేసి విజేతలను ఎంపిక చేశారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయు లు, ఉపాధ్యాయులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వర్షపు నీటిని సంరక్షించుకోవాలి



**టెక్కలి, పెన్ పవర్ ఏప్రిల్ 7 :** గ్రామాల్లోని సాగునీటి సంఘాల సభ్యులు వర్షపు నీటి సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలని గోవిందపురం డీసీ కర్రి అప్పారావు అన్నారు. కోటబొమ్మాలి మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబ నాయుడు అశయం మేరకు 100 రోజులు ప్రణాళికలో మనమందరం భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈనెల 6 నుంచి 15 వరకు గ్రామాల్లో ముఖ్యమైన పనులు గుర్తించాలని ఆయన కోరారు. ఈ ప్రణాళికలో చెరువు గట్లు పనరుద్దణ, చెరువు షష్టలు నిర్మాణం, మరమ్మత్తులు తదితర పనులన్ని చేసుకోవచ్చునని అయన అన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. గ్రామాల్లోని ఇంజనీరింగ్ సహాయకులు ఈ అభివృద్ధి పనులు ద్వారా రైతుల అభివృద్ధికి దోహదపడాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో టెక్కలి డీఎల్‌డీవో అలివేలు మంగమ్మ, ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్, మండల ఇంజనీరింగ్ అధికారి అంజిత్‌కుమార్, వంశధార డీఈ ఎస్. శ్రీనివాసరావు, ఏఈ ధర్మాన లోకేష్, మండల వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ టి. గౌతమి, పశువైద్యాధికారి ప్రజ్ఞచైతన్య, ఎంపీటీసీ పట్ట సింహాచలం, కిష్టుపురం, కొత్తపల్లి నీటి సంఘం అద్యక్షులు రమణమూర్తి, సిమ్మ సింహాచలం, తదితర గ్రామాల నీటి సంఘాల నాయకులు, కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఏ గ్రేడ్ రావడం గర్వకారణం.



**కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం .విజయభారతి.**

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 7.** చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఏ గ్రేడ్ రావడం ఎంతో గర్వంగా ఉందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయ భారతి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతపల్లి 2024-2025-2026 విద్యా సంవత్సరానికి సంబంధించి సి సి ఈ సూచనల మేరకు అకాడమిక్ ఆడిట్ ను నిర్వహించడం జరిగిందన్నారు. ఆడిట్ పర్యవేక్షకులుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరు తెలుగు లెక్చరర్ డాక్టర్. టి ఎన్ రసూల్, ఇంగ్లీష్ లెక్చరర్ పి కోటేశ్వరరావు కళాశాలను సందర్శించి వివిధ విభాగాల రికార్డులను పరిశీలన చేశారన్నారు. అధ్యాపకులు విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరిస్తూ విద్యాబోధన చేయాలని తెలిపారు. ఆడిట్ పర్యవేక్షకులు మాట్లాడుతూ రికార్డులను డిజిటలైజేషన్ చేయాలని మరియు నా ఫార్మేట్లను ఆచరించాలని వివరించారు. ఈ సందర్భంగా కళాశాలకు ఏ గ్రేడ్ ను ప్రకటించారు. కళాశాలకు ఏ గ్రేట్ రావడం ఆనందంగా గర్వంగా ఉందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాస పాత్రుడు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వి. రమణ, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ కే. సంతోషి అధ్యాపకులు , అధ్యాపకేతర సిబ్బంది , విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్నేహితుడుకి పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం



**టెక్కలి, పెన్ పవర్ ఏప్రిల్ 7 :** కోటబొమ్మాళి మండలం గొలెంపేట (కామేశ్వరిపేట) గ్రామానికి చెందిన చింతా రమణమూర్తికి తన చిన్ననాటి స్నేహితులు రూ. 31వేలు ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. రమణమూర్తి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో పెద్ద కర్మ ఇతర ఖర్చులు నిమిత్తం ఈ ఆర్థిక సహాయం అందజేశారు. తనతో పాటు జర్జంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతివరకు చదువుకున్న బమ్మిడి రామారావు, బొంతల రాజు, రెల్ల శంకర్, తాండ్ర అప్పలనాయుడు, జోగల మురళి, పట్నాన ఆశ్వరరావు ఈ ఆర్థిక సహాయం అందజేశారు.

## అనంతగిరి మండలం లో ఎంపీ డాక్టర్ తనూజరాణి పర్యటన





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/ అనంతగిరి,పెన్ పవర్,ఏప్రిల్ 7:** అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మ తనూజ రాణి అనంతగిరి మండలంలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చిలకలగెడ్డ పంచాయతీలో ఎంపీపీ తడబారికి మితుల నివాసంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సమస్యలను నాయకులు ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజలతో మమేకమై పార్టీ విజయానికి శ్రమించాలని పిలుపునిచ్చారు.తదనంతరం మండల అధ్యక్షుడు సూర్యనారాయణ ఆహ్వానం మేరకు రాప కుటుంబ వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శోభా హిమావతి, ఎంపీపీ తడబారికి మితుల, మండల అధ్యక్షుడు సూర్యనారాయణ, ఎంపీటీసీలు జయశ్రీ, అరుణ, శ్రావణి, మాజీ ఎంపీపీ రమణమ్మ, మాజీ సర్పంచ్‌లు మజ్జి అప్పారావు, పొట్టమ్మ, రమేష్, నాయకులు కిరణ్, దోనేరు డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌ను కలిసిన వాసుపల్లి గణేష్ కుమార్ -శ్రీవారి పంచలోహ విగ్రహం అందజేత

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 07 :** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత ను దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శ్రీవారి పంచలోహ విగ్రహాన్ని అందజేసి శాలువా తో సత్కరించారు.సమావేశంలో ఇటీవల విజ యవంతంగా నిర్వహించిన క్యాడర్ ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ, దక్షిణ నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై వాసుపల్లి గణేష్ కుమార్ అధినేత కు వివరించారు. ఓటీపీ వెరిఫికేషన్ ప్రక్రియ వే గంగా కొనసాగుతోందని, పూర్తి వివరాలను త్వ రలో సమర్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ బలోపేతా నికి క్యాడర్, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తా మని పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తు న్న దక్షిణ నియోజకవర్గ నాయకులను కూడా ఆయనకు పరిచయం చేశారు. అనంతరం నేతలతో కలిసి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకు లు దస్మాంతుల వేణుగోపాల్, కనకల ఈశ్వర రావు, కంటుముచ్చు సాగర్, డేవిడ్ రాజు, గనగల రామరాజు, అబ్బిరెడ్డి ఆదివిష్ణు, వడ్డాది దిలీప్, సనపల రవీంద్ర, చోడిపల్లి శివ, యాసిన్, ఆకుల శ్యామ్, బేవర మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# బడ్జెట్ కేటాయింపులపై విస్తృత అవగాహన

**.బడ్జెట్ అవుట్‌రీచ్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్.అభివృద్ధిపై దృష్టి**



**గుమ్మలక్ష్మీపురం. ఏప్రిల్ 07 పెన్ పవర్.** కురుపాం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన బడ్జెట్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్ 2026-27లో ప్రభుత్వ విప్,కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికీ బడ్జెట్ కేటాయింపులపై విస్తృత అవగాహన కల్పించడంతో పాటు రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు,వాటిని అధిగమించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు.2025-26 ఆర్థిక సంవత్సరానికి పార్వతీపురం మన్యం జిల్లా జీవీఏ రూ.15,914 కోట్లుగా అంచనా వేయబడిందని,రాష్ట్ర జీవీఏలో జిల్లా వాటా 0.98 శాతం అని తెలిపారు.వ్యవసాయ రంగంతో పాటు అనుబంధ రంగాలు,ఇతర రంగాలు అభివృద్ధి చెందితేనే కురుపాం నియోజకవర్గం వృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ముఖ్యంగా కూరగాయలు,పండ్ల ఉత్పత్తిని పెంచడం ద్వారా 2025-26లో వృద్ధిరేటును పెంచుకోవచ్చన్నారు.2026-27 బడ్జెట్‌లో కురుపాం నియోజకవర్గానికి కేటాయింపులను వివరించిన ఎమ్మెల్యే ఎన్టీఆర్ భరోసా రూ.198 కోట్లు,అన్నదాత సుఖీభవ రూ.56 కోట్లు,తల్లికి వందనం రూ.55 కోట్లు,స్త్రీ శక్తి రూ.13 కోట్లు,దీపం 2.0 రూ.5 కోట్లు,ఆటో డ్రైవర్ సేవలకు రూ.రెండు కోట్లు కేటాయించారని తెలిపారు.అదనంగా వివిధ శాఖలకు రూ.488 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు.ఇందులో పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధికి రూ.173కోట్లు,మహిళలు,పిల్లలు,దివ్యాంగులు,వృద్ధులకు రూ.60 కోట్లు,ఆరోగ్యానికి రూ.49 కోట్లు,విద్యకు రూ.34 కోట్లు, వ్యవసాయానికి రూ.8 కోట్లు,పశుసంవర్ధక,పాడి పరిశ్రమ,మత్స్య శాఖలకు రూ.7 కోట్లు,ఉద్యానవన శాఖకు రూ.7 కోట్లు కేటాయించారని వివరించారు.జిల్లా జీడీపీ,జీవీఏను మెరుగుపరచేందుకు తీసుకోవలసిన చర్యలపై ఆమె సూచనలు చేశారు. రైతులను వాణిజ్య పంటల వైపు మళ్లించేలా ప్రోత్సహించాలని,ఆయిల్ పామ్,అరటి,జీడి మామిడి,అవిశ గింజలు వంటి పంటలను పెంపొందించాలని తెలిపారు.అధిక దిగుబడి ఇచ్చే నూతన విత్తనాలను వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు.పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసి ప్రోత్సహించడం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ దిలీప్ చక్రవర్తి,మండల కన్వీనర్ కె.వి.కొండయ్య,మాజీ ఏఎంసి చైర్మన్ కోలా రంజిత్ కుమార్,పిఏసిఎస్ చైర్మన్ డొల్లు కిషోర్,సుకేష్ చంద్ర,ఎంపిడిఓ ఉమామహేశ్వరి,అధికారులు,ప్రజాప్రతినిధులు,కూటమి నాయకులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ నల్లన్నయ్య 89వ వార్డులో పర్యటన





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 7 :** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నల్లన్నయ్య క్షేత్రస్థాయిలో చురుకైన చర్యలు చేపడుతున్నారు. బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకే ప్రతిరోజూ తెల్లవారుజాము నుంచి రాత్రివరకు వార్డుల వారీగా పర్యటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పశ్చిమ నియోజకవర్గంలోని 89వ వార్డులో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణంరాజు, శానిటేషన్ అధికారి రామకృష్ణ, సచివాలయం సిబ్బంది మరియు శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు. పర్యటన సందర్భంగా నల్లన్నయ్య వార్డులోని రోడ్లు, కాలువలు పరిశీలించి వాటిని నిరంతరం శుభ్రంగా ఉంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడా చెత్త పేరుకుపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. ప్రజలు, వ్యాపారులు రోడ్లపై చెత్త వేయకుండా ఉండాలని అవగాహన కల్పించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్లాస్టిక్ వినియోగం కొనసాగిస్తే, చెత్తను నిర్లక్ష్యంగా పారేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, జరిమానాలు విధించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జెడి ఫౌండేషన్ చేపడుతున్న ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం, ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను నల్లన్నయ్య ప్రశంసించారు. ఈ విధమైన కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, పచ్చగా మార్చేందుకు ప్రజల సహకారం అత్యంత అవసరమని, అధికారులు మరియు ప్రజలు కలిసి పనిచేస్తేనే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని నల్లన్నయ్య తెలిపారు.

## మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది బెహరా ప్రిన్సిపాల్ వరలక్ష్మి






**అందరికీ మెరుగైన ఆరోగ్యమనే నినాదంతో మానవహారం**

**పెందుర్తి, పెన్ పవర్, ఏప్రిల్ 7 :** స్థానిక పెందుర్తి నియోజకవర్గం, నరవ గ్రామంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బెహరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ వరలక్ష్మి ఆధ్వర్యంలో "అందరికీ మెరుగైన ఆరోగ్యం" అనే నినాదంతో అధ్యాపకులు, విద్యార్థులు కలిసి గ్రామంలో ఫ్లకార్డులతో మానవహారం ఏర్పాటు చేసి ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. ప్రస్తుత ఆధునిక జీవనశైలిలో ప్రజలు శారీరక, మానసిక ఆరోగ్యాలను నిర్లక్ష్యం చేస్తున్నారని, "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే విషయాన్ని ఎప్పటికీ మరవకూడదని సూచించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచనం ప్రకారం ఆరోగ్యం అంటే కేవలం రోగాలు లేకపోవడం మాత్రమే కాకుండా శారీరక, మానసిక, సామాజిక ఆనందాల సమ్మేళనమని తెలిపారు. ప్రస్తుతం డయాబెటిస్, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు వంటి జీవనశైలి వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయని, చెడు ఆహారపు అలవాట్లు, గంటల తరబడి కూర్చునే పనితీరు, అధిక ఒత్తిడి వంటి కారణాలు యువతలోనే తీవ్రమైన సమస్యలకు దారితీస్తున్నాయని చెప్పారు.
రోగాలు వచ్చిన తర్వాత చికిత్స తీసుకోవడం కంటే ముందుగానే నివారించుకోవడం ఉత్తమమని ఆమె పేర్కొన్నారు. రోజూ తాజా పండ్లు, కూరగాయలు తీసుకోవడం, నడక, యోగా వంటి వ్యాయామాలు చేయడం, మొబైల్ ఫోన్ల వినియోగాన్ని తగ్గించడం, కనీసం ఎనిమిది గంటల నిద్రపోవడం వంటి మంచి అలవాట్లు అలవరుచుకోవాలని సూచించారు. అలాగే మద్యం, ధూమపానం, జంక్ ఫుడ్ వంటి వాటికి దూరంగా ఉంటే రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమని, డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలు ఎదురైనప్పుడు వాటిని దాచిపెట్టకుండా ఇతరులతో పంచుకోవాలని సూచించారు. మనసు ప్రశాంతంగా ఉంటేనే శరీరం ఆరోగ్యంగా ఉంటుందని, అందుకే ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో ఆరోగ్యవంతమైన జీవనశైలిని అవలంబించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అనూష ప్రియ, వాసవి, సంయుక్త, రమ్యతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి స్పందించి ఆరోగ్యంపై అవగాహన పొందారు.

## వేసవి సెలవుల్లో పిల్లల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

**అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సూచనలు**



**అనకాపల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 7 :** జిల్లాలో పరీక్షలు ముగియడంతో వేసవి సెలవులు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులు, చిన్న పిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సూచించారు. సెలవుల్లో సరదా కోసం పిల్లలు ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లే అవకాశమున్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పిల్లలు ఈత కొట్టడానికి లేదా స్నానాల కోసం చెరువులు, బావులు, కాలువలు, నీటి కుంటలు, సముద్ర తీర ప్రాంతాలకు వెళ్లకుండా తల్లిదండ్రులు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేయాలని ఎస్పీ పేర్కొన్నారు. నీటి లోతు తెలియకపోవడం, ప్రవాహం వేగంగా ఉండటం వంటి కారణాల వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశముందని హెచ్చరించారు. ఇంట్లో ఉన్న సమయంలో పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు, ఎవరితో ఉంటున్నారు అన్న విషయాలను తల్లిదండ్రులు నిరంతరం గమనించాలన్నారు. ముఖ్యంగా మధ్యాహ్న వేళల్లో బయటకు వెళ్లకుండా ఇళ్లలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి ప్రమాదాల వల్ల గతంలో జరిగిన విషాద సంఘటనలను పిల్లలకు వివరించి, వారిలో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని ఎస్పీ అభిప్రాయపడ్డారు. సరదా ప్రాణాంతకం కాకూడదనే విషయాన్ని వారికి స్పష్టంగా తెలియజేయాలన్నారు.
సెలవులను సద్వినియోగం చేసుకునేలా పిల్లలను ఆటలు, కథల పుస్తకాలు చదవడం, వేసవి శిక్షణ శిబిరాల్లో పాల్గొనడం వంటి సృజనాత్మక కార్యక్రమాల వైపు మళ్లించాలని సూచించారు. అలాగే సముద్ర తీర ప్రాంతాలకు వెళ్లే పర్యాటకులు, స్థానికులు అలల ఉధృతిని గమనించి, హెచ్చరిక బోర్డులు ఉన్న ప్రదేశాల్లో నీటిలోకి దిగరాదని హెచ్చరించారు. పిల్లల భద్రత తల్లిదండ్రుల ప్రధాన బాధ్యత. వేసవి సెలవుల్లో ఏ కుటుంబంలోనూ విషాదం చోటుచేసుకోకూడదన్నదే మా లక్ష్యం. పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుంది. ప్రజలు కూడా సహకరించాలని ఎస్పీ తుహిన్ సిన్హా పిలుపునిచ్చారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు వెంటనే 100 లేదా 112 నంబర్లకు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు సూచించారు.

## జిల్లా సమగ్ర అభివృద్ధికి 'సంపూర్ణత అభియాన్ 2.0' ఒక దిక్సూచి-జిల్లా కలెక్టర్ నిశాంతి.

**పాడేరు, పెన్ పవర్,ఏప్రిల్ : 7,** జిల్లా లో ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ లో భాగంగా జిల్లాలో 'సంపూర్ణత అభియాన్ 2.0' సూచికలను వంద శాతం సాధించేందుకు పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ టి.నిశాంతి అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎదురవుతున్న వివిధ సవాళ్లను అధిగమిస్తూ, సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని ఐటీడీ ప్రాజెక్ట్ అధికారి, విద్యా, వైద్య ఆరోగ్య, ప్రణాళిక, స్త్రీ శిశు సంక్షేమ, పశువర్ధక, డ్వామా,డి ఆర్ డి ఎ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. మంగళవారం ఉదయం ఆమె తన చాంబర్లో జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై, అలాగే విద్య, వైద్యం,ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యా ప్రమాణాలను పెంచడం, మాతా-శిశు మరణాల రేటును తగ్గించి మెరుగైన వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని చూచించారు. ఉద్యోగ, స్వయం ఉపాధి, నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు స్వయం ఉపాధి పథకాల ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాడం,పేదరిక నిర్మూలన, ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా చూడటం ద్వారా పేదరిక నిర్మూలనకు కృషి చేయాలన్నారు.మౌలిక సదుపాయాల కల్పనలో జిల్లాలోని మారుమూల ప్రాంతాలకు సైతం రవాణా, తాగునీరు, విద్యుత్ వంటి కనీస మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. "జిల్లా అభివృద్ధి కేవలం గణాంకాలకే పరిమితం కాకుండా, సామాన్యుడి జీవితంలో మార్పు తీసుకురావాలి. 'సంపూర్ణత అభియాన్ 2.0' లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలి. నిర్దేశించిన గడువులోగా అన్ని సూచికలలో జిల్లాను అగ్రస్థానంలో నిలపడమే మన లక్ష్యం గా పనిచేయ్యిలి. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి జాయింట్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమాని శ్రీపూజ, ఐసిడిఎస్ పీడీ ఝాన్సీరామ్ పాడల్ , డిఇఓ కృష్ణారావు, సీపీవో ప్రసాదరావు , డిఎం హెచ్ఓ డాక్టర్ కృష్ణమూర్తి నాయక్ , పిడి డ్వామ విద్యాసాగర్, పి డి ఆర్ డి ఏ వి మురళి,ఏడి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రతాప్ , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘాట్ రోడ్లో లారీ బోల్తా సహాయక చర్యలు చేపట్టిన పోలీసులు



**సాలూరు పెన్ పవర్ ఏప్రిల్: 07** పీ.కోనవలస సమీపాన ఘాట్ రోడ్ లో సోమవారము రాత్రి సమయములో అదుపుతప్పి లోయలో పడింది పోలీసుల అందించిన వివరాలు ప్రకారం చత్తీస్గడ్ నుండి బియ్యం లోడు విశాఖపట్నం కి వస్తున్న సమయంలో కంకణా పల్లి బీటు వద్ద బోల్తా పడింది మంగళవారం ఉదయం సాలూరు సిఐ రామకృష్ణ పాచిపెంట సాలూరు రూరల్ ఎస్సై సంఘటన స్థలానికి చేరుకొని జెసిపి ద్వారా అన్లోడింగ్ చేయించి. కొన్ని కిలోమీటర్ల ఉన్నటువంటి ట్రాఫిక్ క్లియర్ చేయించి రవాణాసౌకర్యానికి ఆటంకం లేకుండా చేయించినారు పాచిపెంట ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## జీకే వీధి ఎంపీడీవో కార్యాలయంలో ఆధార్ సేవలు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 7:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆధార్ సేవలు కొనసాగుతున్నాయని ఎంపీడీవో బిహెచ్వి రమణబాబు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆధార్‌కు సంబంధించిన సేవలను పొందాలని ఆయన సూచించారు.ఆధార్‌లో పేరు, చిరునామా, మొబైల్ నంబర్ వంటి మార్పులు, చేర్పులు సహా పలు సేవలు కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సేవలను సులభంగా పొందేందుకు ప్రజలు మండల కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. అలాగే ప్రజా ప్రతినిధులు తమ పరిసర గ్రామాల్లో ఆధార్ సేవల కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజలకు అవగాహన కల్పించి, వారికి ఈ సేవలు అందేలా సహకరించాలని ఎంపీడీవో కోరారు.

## గోపాలపట్నంలో 23 కిలోల గంజాయి స్వాధీనం

**ముగ్గురు ముద్దాయిలు, ఒక జువెనైల్ అరెస్ట్**



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 7 :** స్థానిక గోపాలపట్నం రైల్వే స్టేషన్ సమీపంలో పోలీసులు భారీగా గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నమ్మదగిన సమాచారం ఆధారంగా పోలీసులు తక్షణమే చర్యలు చేపట్టి, ఒక మహిళ, ఇద్దరు పురుషులు మరియు ఒక బాలుడు గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించారు.
పోలీసులను గమనించిన వెంటనే నిందితులు అక్కడి నుంచి పారిపోవడానికి ప్రయత్నించగా, పోలీసులు చాకచక్యంగా వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న మూడు బ్యాగులను తనిఖీ చేయగా, అందులో మొత్తం 23 కిలోల గంజాయి ఉన్నట్లు బయటపడింది.
స్వాధీనం చేసుకున్న గంజాయిని సీజ్ చేసి, నిందితులను అరెస్ట్ చేశారు. అనంతరం వారిని కోర్టులో హాజరుపరిచారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనతో గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తున్నారని స్పష్టం అయింది.

# విద్యాంజలి కార్యక్రమంలో భవిత సెంటర్‌కు టీవీ ఏర్పాటు





టీవీ గిఫ్ట్ గా ఇచ్చిన ఉపాధ్యాయుడు మెట్ట మోహనరావు

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 7 :** గ్రేటర్ విశాఖ, జీవీఎంసీ 91వ వార్డు, లక్ష్మీనగర్, ఈ బ్లాక్, ప్రాథమిక పాఠశాలలో విద్యాంజలి కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన భవిత సెంటర్‌కు ఒక ముఖ్యమైన సదుపాయం చేరింది. అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు మెట్ట మోహనరావు స్వయంగా కొనుగోలు చేసి అందించిన 32 ఇంచుల హయ్యర్ కంపెనీ టీవీని గోపాలపట్నం మండల విద్యాశాఖ అధికారి డి. దివాకర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ దివాకర్ మాట్లాడుతూ ఈ టీవీ ద్వారా విద్యార్థులకు విద్యా సంబంధిత వీడియోలు, యూట్యూబ్‌లోని ఆటపాటలు, అలాగే తరగతిలో విద్యార్థులు చేసిన వివిధ కృత్యాలను చూపించడం వల్ల ప్రత్యేక అవసరాల పిల్లల్లో అభ్యాసంపై ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ విధమైన సాంకేతిక సదుపాయాలు పిల్లలకు ప్రేరణనిస్తూ, వారి సామర్థ్యాలను వెలికితీయడంలో సహాయపడతాయని పేర్కొన్నారు. టీవీని అందించిన ఉపాధ్యాయుడు మెట్ట మోహనరావును ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ప్రశంసించారు. ఆయన చేసిన సేవ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.ప్రభాకర్ రావు, ఉపాధ్యాయుడు మెట్ట మోహన్ రావు, ఐఈఆర్టీ పి.ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆనందాన్ని నింపడంతో పాటు, భవిష్యత్‌లో మరిన్ని సౌకర్యాల ఏర్పాటు అవసరాన్ని కూడా సూచించింది.

## ఆంధ్ర - ఒరిస్సా సరిహద్దు గ్రామాలలో నాటు సారా తయారీ కేంద్రాలపై ఎక్సైజ్ శాఖ మెరుపు దాడులు





**కురుపాం, పెన్ పవర్, ఏప్రిల్ 7 :** ఆంధ్రా - ఒడిస్సా సరిహద్దులో గల నాటు సారా తయారీ స్థావరాలు కలిగిన సందుబడి గ్రామంలో ఆంధ్ర ఎక్సైజ్ శాఖ,ఒడిస్సా ఎక్సైజ్ శాఖ తో కలిసి సంయుక్త దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నాటు సారా తయారీ కోసం సిద్ధంగా ఉంచిన 26,000 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసారు.రవాణా కు సిద్ధంగా ఉంచిన 420 లీటర్ల నాటు సారాను , 50 కేజీలు అమ్మోనియా ను స్వాధీనం చేసుకునీ వాటితో సంబంధం ఉన్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి ఒడిస్సా ఎక్సైజ్ అధికారులకు అప్పగించారు. ఈ దాడుల్లో కురుపాం ఎక్సైజ్ సిబ్బంది,పార్వతీపురం టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ శేఖర్ బాబు,బోర్డర్ మొబైల్ పార్టీ పాలకొండ, సీతానగరం,రాజాం, చీపురుపల్లి, ఎక్సైజ్ స్టేషన్ల సిబ్బంది, విజయనగరం ఎన్ఫోర్స్ మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

అలానే నాటు సారా పై సరిహద్దులో నిరంతర నిఘా పెడుతున్నామని , ఈ క్రమంలో ప్రజలు నాటు సారా తయారీ - రవాణా - అమ్మకాలు చేసే వారిపై ఫిర్యాదులు 6302936599 ఫోన్ నెంబర్ కు తెలియజేయాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని కురుపాం ప్రోహిబిషన్ & ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.శ్రీనివాసరావు తెలిపారు.

## గోపాలపట్నం టిడిపి కార్యాలయంలో సమగ్ర సమీక్షా సమావేశం

- నియోజకవర్గ అభివృద్ధి--ప్రజా సమస్యల పరిష్కారంపై ఎమ్మెల్యే దృష్టి





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 7 :** స్థానిక విశాఖ పశ్చిమ, గోపాలపట్నంలో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధి పనులు వేగవంతం చేయడంతో పాటు ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే తమ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోపాలపట్నంలోని పిన్నమనేని బ్యాంకెట్ హాల్‌లో 89, 90, 91 మరియు 92వ వార్డులకు సంబంధించిన అభివృద్ధి పనులు మరియు ప్రజా సమస్యలపై సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ పనులపై అధికారులకు దిశానిర్దేశం, సమావేశంలో వివిధ శాఖల అధికారులతో కలిసి వార్డుల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులపై ఎమ్మెల్యే విస్తృతంగా చర్చించారు. పనులు ఆలస్యం కాకుండా సమయానికి పూర్తి చేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం, ప్రజల నుంచి వస్తున్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని గణబాబు సూచించారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, రహదారులు వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన పేర్కొన్నారు. అన్ని శాఖల సమన్వయం అవసరం. ఈ సమీక్షా సమావేశంలో జోనల్ కమిషనర్ కె హేమావతి, ఎస్ఈ ప్రవీణ్ కుమార్, ఈఈ ప్రసన్న, ఏఈలు, ఏపీడి చిరంజీవి, ఎలక్ట్రికల్, యుసిడి, రెవెన్యూ, పోలీస్ శాఖలకు చెందిన అధికారులు, సచివాలయ సిబ్బంది, ఏపీయుఎఫ్ఐడిసి డైరెక్టర్ అంగ ప్రశాంతి పాల్గొన్నారు. అలాగే వార్డు నాయకులు బొడ్డేటి విజయ్, దాడి రమేష్, బొమ్మిడి రమణ, ఎలమంచిలి ప్రసాద్, సరగడం అరుణ్, నరవ అనూష, ఎన్ సత్తిరాజు, కంపరం ఆనంద్, దాడి రమేష్ నాయుడు, దాడి సురేష్, నాదెళ్ల జ్యోతి తదితరులు హాజరయ్యారు. భవిష్యత్తు కార్యాచరణపై చర్చ, వార్డుల అభివృద్ధికి సంబంధించి భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యాచరణపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని ఎమ్మెల్యే గణబాబు పిలుపునిచ్చారు.

# ప్రజా మరుగుదొడ్ల ఆధునీకరణ.



**ఎంపీడీవో సిహెచ్ సీతామహాలక్ష్మి.**

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 7.** చింతపల్లి ప్రధాన కూడలి పాత బస్టాండ్ వద్దనున్న ప్రజా మరుగుదొడ్లను ఆధునికరించినట్లు ఎంపీడీవో సీతామహాలక్ష్మి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ప్రజా మరుగుదొడ్ల కు కొత్త మోటార్ ను, క్రొత్త ప్యానెల్ బోర్డు ను ఆధునికరించినట్లు తెలిపారు. వీటిని ప్రజలు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. వినియోగించిన మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చింతపల్లి పాత బస్టాండ్ ప్రాంగణంలో ఆధునికరించిన ప్రజా మరుగుదొడ్లను ఉపయోగించుకుని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ముక్కలి వెంకటరావు, సహాయకుడు అంబేద్కర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సంఘం బలంగా ఉంటేనే జర్నలిస్టుల హక్కులు రక్షింప బడతాయి.

ఏ పీ డబ్ల్యూ జె ఎఫ్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసరావు, ఖాసీం వల్లి .



**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 7.**సంఘం బలంగా ఉంటేనే జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయని ఏపీ డబ్ల్యూ జె ఎఫ్ (ఫెడరేషన్) అధ్యక్ష, కార్యదర్శి లు పడాల శ్రీనివాసరావు, షేక్ ఖాసిం వల్లి అన్నారు. అల్లూరి జిల్లా చింతపల్లి ఏపీడబ్ల్యూజెఎ ఎఫ్ ఫెడరేషన్ ప్రెస్ క్లబ్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రెస్ క్లబ్ సభ్యులు, స్థానిక జర్నలిస్టులు హాజరై పలు కీలక అంశాలపై చర్చించారు. జర్నలిస్టుల ఐక్యత, వృత్తి పరిరక్షణ, సమాజానికి సేవ చేయడంలో మీడియా పాత్ర వంటి అంశాలు ప్రధానంగా ప్రస్తావనకు వచ్చాయి.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పడాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏపీ డబ్ల్యూజెఎఫ్ (ఫెడరేషన్) యూనియన్‌ను బలోపేతం చేయడం అత్యంత అవసరమన్నారు. ప్రతి జర్నలిస్టు సంఘం అభివృద్ధికి తన వంతు పాత్ర పోషించాలని ఆయన సూచించారు. సంఘం బలంగా ఉంటేనే జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయని, వారి సమస్యలు సత్వర పరిష్కారం పొందుతాయని వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, అందరూ ఐక్యంగా ఉండి సంఘాన్ని మరింత బలపరచాలని పిలుపునిచ్చారు. మీడియా సమాజానికి అద్దం లాంటిదని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకురావడం జర్నలిస్టుల ముఖ్య బాధ్యత అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ప్రజల సమస్యలను గుర్తించి వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం సాధించడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని, వాటిపై ప్రత్యేక కథనాలు రూపొందించాలన్నారు. యూనియన్ కార్యదర్శి షేక్ ఖాసీం వల్లి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, భద్రత, వృత్తి నైపుణ్యం మెరుగు పరుచుకోవడం, నైతిక విలువలను కాపాడు కోవడం అత్యంత అవసరమని అభిప్రాయపడ్డారు. సంఘం ద్వారా సభ్యులకు అవసరమైన సహాయం అందించేందుకు కృషి చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో మిగిలిన సభ్యులు యూనియన్ బలోపేతానికై తమ తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు గుర్రం సోమరాజు, ఉప్పల బంగారయ్య శెట్టి ( రమేష్), టి. ఎస్. రాందాస్, రీమల విద్యాసాగర్, మద్దెల శివ, నూనె రమేష్ , వంతల బాలరాజు, వేములపూడి రామకృష్ణ ( ఆర్కే ) తదితరులు పాల్గొన్నారు.

## పశువులు అడ్డురావడంతో ద్విచక్ర వాహన దారుడికి ప్రమాదం

- క్షతగాత్రుడికి ఆసుపత్రికి తరలింపు





**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,ఏప్రిల్ 7:**అల్లూరి సీతారామరాజు జిల్లా జీకేవీధి మండలంలోని సంకాడ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. మండలంలోని కడుగుల గ్రామానికి చెందిన గుంట ధనుష్ ద్విచక్ర వాహనంపై మంగళవారం సాయంత్రం వెళుతుండగా సంకాడ గ్రామం జాతీయ రహదారిపై ఆవులు అడ్డంగా ఉండటంతో తప్పించబోయి పడిపోయినట్లు స్థానికులు తెలిపారు. అతనికి తలకి బలమైన గాయం కావడంతో స్థానికులు 108 కు సమాచారం అందించారు. 108 సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని చింతపల్లి సామాజిక ఆస్పత్రికి తరలించారు. రహదారిపై ఆవులను, పశువులను, మూగజీవాలను వదిలేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వాటి యజమానులు రోడ్లపైకి రాకుండా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతీయులు కోరారు.

# త్రాగు నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు

- ప్లాస్టిక్ కవర్ల నిషేధానికి ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలి.
- సమస్య పరిష్కారానికి ఎంపీటీసీలకు, అధికారులకు ప్రత్యేక దృష్టి సారించాలి.
- మండల అభివృద్ధి అధికారి కె ధర్మారావు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 07.**గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి లేకుండా ఎంపిటిసిలు, అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కే ధర్మారావు అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ ఆధ్వర్యంలో మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. సర్వ సర్వ సమావేశంలో ఎంపీడీవో ధర్మారావు మాట్లాడుతూ.. మండలంలో వేసవి కాలం లో దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. ఏ ఏ గ్రామలలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందో ఆయా గ్రామాల పర్యటనలో ప్రజలు మీ వద్దకు వస్తే త్రాగునీటి సమస్య వివరాలు తీసుకోవాలని ఎంపిటిసిలకు ఎంపీడీవో సూచించారు. గతంలో త్రవ్వి విడిచి పెట్టిన బావులను మరమ్మతులు చేపట్టి త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టనున్నమన్నారు. తాగునీటి సమస్యలను గ్రామాలలో ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించామని ఆయన అన్నారు. మండల కేంద్రంతో పాటు 23పంచాయితీలో ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలని ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఎంపీడీవో ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్లాస్టిక్ కవర్లు వినియోగం తగ్గించేందుకు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని, ప్లాస్టిక్ కవర్ల వల్ల భూమి కలుషిత మవుతుందనీ, ప్లాస్టిక్ ను మూగజీవాలు ఆహారంగా తిని చనిపోతున్న సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. ప్లాస్టిక్ నిషేధానికి ఎంపిటిసిలు పంచాయతీ కార్యదర్శులు ఆయా పంచాయతీ పరిధిలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. అనంతరం ఎంపీటీసీలు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాల అయినప్పటికీ కొత్త పెన్షన్లు ఇవ్వడం లేదని, పాఠశాల భవనాలు అసంపూర్తిగా ఉండడంతో పాకలో విద్యార్థులు విద్య నేర్చుకొనుచున్నారని అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లారు. వైస్ ఎంపీపీ సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర, బాలికల పాఠశాలలో బాత్రూం, రన్నింగ్ వాటర్ లేక విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వసతి గృహంలో మెనూ అమలు చేయటం లేదని అన్నారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో వివిధ గ్రామాల నుండి వైద్య సేవలకు వచ్చిన రోగులకు సరైన ఆహారం పెట్టడం లేదన్నారు. మండలంలో కొన్ని పాఠశాలలో విద్య సరిగా అందటం లేదని, విద్యార్థులకు సరిగా చదవడం రాయడం రానీ పరిస్థితి నెలకొందని వైస్ ఎంపీపీ సత్యనారాయణ విద్యాశాఖ అధికారి కృష్ణమూర్తి దృష్టికి తీసుకువెళ్లారు. కిలగడ ప్రాథమిక ఆరోగ్య అధికారి నిఖిల్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హెచ్ పివి వ్యాక్సిన్ కొంతమంది బాలికల వేశామని, 14నుండి 15 ఏళ్ల బాలికలకు హెచ్ పివి వ్యాక్సిన్ టీకా వేస్తే గర్భాశయ ముఖద్వారా కేన్సర్ నివారణకు ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ టీకా బాలికలకు వేసేందుకు తల్లిదండ్రులు అనుమతి తప్పనిసరి అని, అయితే తల్లిదండ్రులు అనుమతి ఇవ్వడం లేదని ఆయన తెలిపారు. స్థానిక సిహెచ్సి సూపరిండెంట్ రమేష్ మాట్లాడుతూ.. వైద్య సిబ్బంది కొరతగా ఉందని, వైద్య అధికారులు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేందుకు క్వార్టర్లు లేవని దీని కారణంగా కొంతమంది వైద్యులు వైద్య సిబ్బంది సిహెచ్ సి లో కొత్తగా చేరడానికి ఇష్టపడం లేదని ఆయన తెలిపారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ.. మండలంలో పాఠశాల భవనాలు, అంగన్వాడి భవనాలు లేవని పాకలో విద్య బోధన జరుగుతుందని అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లారు. అలాగే వివిధ శాఖలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆయ శాఖల అధికారులు సర్వసభ సమావేశంలో వివరించారు. సిడిపిఓ విమల కుమారి మాట్లాడుతూ.. ప్రస్తుతం అంగన్వాడి చిన్నారులకు వేసవి సెలవు ప్రభుత్వం ప్రకటించిందని, 12 గంటల వరకు చిన్నారులు అంగన్వాడి కేంద్రంలో ఉంటారని సాయంత్రం వరకు కార్యకర్త ఆయా విధినిర్వలో అందుబాటులో ఉంటారని ఆమె వివరించారు. అంగన్వాడి భవనాలు లేని స్థానంలో కొత్త భవనాలు నిర్మాణం చేయాలని నివేదిక అధికారుల దృష్టికి పంపించమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ భాస్కర్ అప్పారావు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com